స్థాపితం 1925, రిజిస్టర్డ్ నం. H 45

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరమునకు	...	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు. 14/-
మూడు నెలలకు	...	రు. 7/-
ఒక పత్రిక వెల		7 నయాపైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు

మేనేజరు,
గోలకొండ పత్రిక.

101276

హామర్షెల్డు సూచనలకు బెల్జియం నిరాకరణ

బ్రసెల్స్, అక్టో 21: కాంగోకు నేరుగా కావిస్తున్న సహాయాన్ని అంతా నిలిపివేయాలనీ ఇంకా కాంగోలో పనిచేస్తున్న 1800 మంది సివిల్ టెక్నీషియన్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలనీ ఐక్యరాజ్య సమితి ఉన్నత కార్యదర్శి కావించిన సూచనను బెల్జియం ప్రభుత్వం తోసిపుచ్చింది.

బెల్జియం ప్రభుత్వానికి హామర్షెల్డు వ్రాసిన లేఖకు జవాబు పంపబడిందట. గత శనివారంనాడు హామర్షెల్డు బెల్జియమ్‌కు లేఖవ్రాశాడు. కాంగోకు జరిగే సహాయమంతా సమితిద్వారా మాత్రమే జరగాలని ఆతడు వ్రాశాడు.

సంపుటి 13, సంచిక 261 | హైదరాబాద్; 22 - 10 - 1960: శనివారం | 4 పేజీలు 7 నయాపైసలు |

కృష్ణా, గోదావరీ జలాలపై మహారాష్ట్ర, మైసూర్‌ల వింతవైఖరి

ఆంధ్రప్రదేశ్ పట్టువిడువరాదని అన్నివర్గాల ఏకాభిప్రాయం

నేడే శ్రీ సత్యనారాయణ రాజుచే "అధికార పత్రం" విడుదల

(మా విలేఖరి)

హైదరాబాద్, అక్టో 21

యావద్దేశానికీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం "అన్నపూర్ణ" అనీ "ధాన్యాగారం" అనీ చెప్పుకొనే పరిస్థితిలో ఆ మాటలన్నీ కేవలం బూటకాలేనని భావించాల్సిన వాతావరణాన్ని మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు కల్పించడం శోచనీయమని ఆంధ్రప్రదేశ్ రాజకీయవర్గాలన్నీ భావిస్తున్నాయి. కృష్ణా గోదావరీ జలాల పునఃపంపిణీ వ్యవహారంలో ఏర్పడిన అంతర్‌రాష్ట్ర వివాదం ఆంధ్రప్రదేశ్ సస్యసంపదకు రాష్ట్రప్రజల జీవనాధారాలు కాగల పోచంపాడు, శ్రీశైలం ప్రాజక్టులకు ఆటంకంగా పరిణమించడాన్ని అన్ని రాజకీయపక్షాలవారు వర్గాల వారూ సహించడం లేదని తెలుస్తున్నది.

భారత దేశం అంతటలోకీ బ్రహ్మాండమైన ఇరిగేషన్ ప్రాజెక్టుగా నిర్మాణమౌతున్న నాగార్జునసాగర్ ప్రాజక్టును కూడా నిలుపు చేయించాలన్న ఆలోచనను మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు వ్యక్తంచేయడంవల్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఆవేశోత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ కీలక స్థానాన్ని కేంద్రానికి నచ్చజెప్పి తన పట్టును వీడకుండా మేజర్ ప్రాజెక్టులన్నింటినీ నిర్వహించుకొనే అనువును సాధించుకోవాలని రాష్ట్రం ఐకకంఠ్యముగా కోరుతున్నది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు పని ప్రారంభమై ఇప్పటికి 30 కోట్లకు పైగా పెట్టుబడి జరిగిన తర్వాత ఆ ప్రాజెక్టు పనిని నిలిపి వేయించాలని మైసూరు, మహారాష్ట్ర, ప్రభుత్వాలు పట్టుపడుతున్నాయి. అలాగే తెలంగాణా రైతాంగానికి జీవనాధారమైన పోచంపాడు ప్రాజెక్టును ఎంతో ఆందోళనను వ్యక్తంచేసిన పిమ్మట కేంద్రం అంగీకరించి ఉంది. శ్రీశైలం ప్రాజక్టువల్ల రాష్ట్రములో విద్యుచ్ఛక్తి సౌకర్యాలు పెరుగగలవు. విద్యుత్తును వ్యవసాయానికి చౌకగా ఉపయోగించి అధికోత్పత్తి సాధించడానికి ఆంధ్రప్రదేశ్ రైతాంగము ఉవ్విళ్ళూరుతున్నది.

ఈపరిస్థితుల్లో ఆహార అధికోత్పత్తి సాధించి దేశములో ఎక్కడికైనా సప్లయి చేయగలిగిన ఆంధ్రప్రదేశ్‌ను అంతర్ రాష్ట్ర నదీజలాల వివాదము పేరుతో నిర్బంధించడము ఏమాత్రం తగదనీ దేశానికి ప్రయోజనకారి కాదనీ కేంద్రానికి రాష్ట్రప్రభుత్వము వివరించడానికి సర్వ సన్నద్ధంగా ఉంది. రాష్ట్ర పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీఅల్లూరి సత్యనారాయరాజు యీ విషయములో చూపిన వైఖరిని బలపరుస్తూ రాష్ట్ర మంత్రి మండలి,ఇతర ప్రజాసంస్థలు మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాల వాదనలోని వైపరీత్యాన్ని గుర్తించాయి.

రాష్ట్రప్రభుత్వము యీనదీజలాల వివాదాన్ని జీవన్మరణ సమస్యగా నైనా గైకొని నాగార్జున సాగర్ ప్రాజక్టు నిర్మాణాన్ని, పోచంపాడు శ్రీశైలం ప్రాజక్టుల నిర్మాణాన్ని నిరాటంకముగా నిర్వహించడానికి కేంద్ర మంజూరిని పొందాల్సిన అవసరాన్ని యావన్మంది ప్రజలూ గుర్తించారు.

రాష్ట్ర పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ సత్యనారాయణరాజు యీ వివాదానికి సంబంధించిన అధికారశ్వేత పత్రాన్ని రేపు విడుదల చేస్తారని తెలుస్తున్నది.

——

శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయము (సుల్తాన్ బజార్) లో అక్టోబర్ 22,23 తేదీలలో శ్రీ జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి గారిచే సహస్రావధానము జరుపబడును. శ్రీ పప్పు సోమసుందరం గారు అధ్యక్షత వహించెదరు. సమయము మధ్యాహ్నము 3 గంటల నుంచి ప్రారంభం.

నాగార్జునసాగర్ నిర్మాణం పట్లు మహారాష్ట్ర ఆక్షేపణ

ఆంధ్ర ప్రదేశ్ కూడా పట్టు వీడరాదని శ్రీ తెన్నేటి విశ్వనాథం

రాజమండ్రి, అక్టో 21

కృష్ణా గోదావరీ జలాల పునఃపంపిణీ వ్యవహారం ఏదో తేలేవరకూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని కొనసాగించరాదని మహారాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఆక్షేపణను నేడొక ప్రకటనలో ఆంధ్ర ప్రజాపార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం విమర్శించారు. ప్రస్తుత ఆహార పరిస్థితి, అధికధరలు, జీవిత ప్రమాణాలు, అధికోత్పత్తి అవశ్యకతలదృష్ట్యా ఒకప్రాజెక్టుకోసం వినియోగించిన ధనాన్ని పెట్టుబడిని నిష్ఫలం చేయరాదని శ్రీ విశ్వనాథం అన్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వం పట్లుదల కేంద్రం అభిప్రాయంలో మార్పును తేవచ్చునని కాబట్టి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంకూడా పట్టుచూపి ఇప్పటికి వినియోగమైన పెట్టుబడి నిష్ఫలం కాకుండా జాగ్రత్త వహించాలని శ్రీ విశ్వనాథం కోరారు.

ఐక్యరాజ్య సమితి దినోత్సవం

రేడియోలో ప్రత్యేక కార్యక్రమాలు

హైద్రాబాద్, అక్టో 21

ఐక్యరాజ్య సమితి దినోత్సవం సందర్భంలో రాష్ట్రపతి సందేశాన్ని అక్టోబరు 23 వ తేదీరాత్రి 8-30 గంటలకు ఆకాశవాణి హైదరాబాదు "ఎ", "బి" కేంద్రాలు ప్రసారం చేస్తాయి.

అక్టోబరు 24 వ తేదీ మధ్యాహ్నం 1-30 గంటలకు ఐక్యరాజ్య సమితిని గురించిన ప్రశ్నలు - సమాధానాల కార్యక్రమం తెలుగులో ప్రసారమౌతుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన వివిధకళాశాలల విద్యార్థులు ఆ కార్యక్రమంలో పాల్గొంటారు. శ్రీ ఎ. రామకృష్ణరావు ఆ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. శ్రీ గోపీచంద్ రచించిన "అప్పుడు—ఇప్పుడు" అన్న అంశం రాత్రి 7-15 గంటలకు గ్రామస్థుల కార్యక్రమంలో హైదరాబాదు "బి", విజయవాడ కేంద్రాల నుంచి ప్రసారమౌతుంది.

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం అక్టోబరు 23 వ తేదీరాత్రి 9-30 గంటలకు ఢిల్లీ నుంచి ప్రసారమయ్యే "మేటర్సు ఆఫ్ ముమెంట్" కార్యక్రమాన్ని రిలే చేస్తుంది.

శ్రీమతి మీరా ఉదయవార్ హిందుస్థానీ శాస్త్రీయ సంగీత కచ్చేరీ ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం నుంచి అక్టోబరు 23 రాత్రి 8-50 గంటలకూ, తిరిగి 9-40 గంటలకూ ప్రసారమౌతుంది.

——

మాలీతో క్యుమింగ్‌టాంగ్ చైనా దౌత్య సంబంధాల రద్దు

తైపే, అక్టో 21

మాజీ ఫ్రెంచి సూడాన్ అగు మాలి ప్రభుత్వం కమ్యూనిస్టు చైనాను పరిగణించడంతో క్యుమింగ్‌టాంగ్ ప్రభుత్వం ఆ ప్రభుత్వంతోగల తన దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకుంది. మాలిరాజధాని చామాకోలోని తైపే రాయబార కార్యాలయం మూసివేయబడింది.

పోచంపాడు, నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులపై మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలభస్మాసురహస్తం?

బెంగుళూరు, అక్టో 21

కృష్ణానదిపై నాగార్జున సాగర్, శ్రీశైలం మున్నగు ప్రాజెక్టుల్ని ఆంధ్రప్రదేశ్ నిరాఘాటంగా నిర్మించేట్లయితే కృష్ణాజలాల నుండి 25శాతం మాత్రమే వాడుకోవలసిఉన్న ఆంధ్రప్రదేశ్‌కు అంతకన్న ఎక్కువ నీరు లభించగలదన్న సాకుచూపి మైసూరు ప్రభుత్వం యీ ప్రాజెక్టుల నిర్మాణం ఆపు చేయించాలని కేంద్రాన్ని కోరినట్లు మైసూరు పి.డబ్ల్యు.డి. మంత్రి శ్రీ చెన్న బసప్ప నేడు విలేఖరులతో అన్నారు. ఇలా ఆంధ్రప్రదేశ్ అధిక జలాన్ని వాడుకుంటే మైసూరు, మహారాష్ట్రల ప్రయోజనాలు దెబ్బతింటాయట.

పోచంపాడు ప్రాజెక్టును గురించి కూడా మైసూరు ప్రభుత్వం కేంద్రానికి ఆక్షేపణ తెలిపినట్లు శ్రీ చెన్న బసప్ప అన్నారు.

అంతర్ రాష్ట్ర నీటి వివాదాల చట్టం (1956) నాల్గవ సెక్షన్ ప్రకారము మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు న్యాయస్థానాల ద్వారా పరిష్కారానికి పూనుకోకముందే సత్వరము కేంద్రం శ్రద్ధవహించాలని తాము కోరినట్లు మైసూరు మంత్రి అన్నా. (చట్టం ప్రకారము వివాదాన్ని ట్రిబ్యునల్ కునివేదించవచ్చు.)

——

బుధవారంనాడు భూకంపం తాకిడుబ్బు

హైద్రాబాద్, అక్టోబర్ 21

బుధవారం ఉదయం శ్రీకాకుళం వద్ద భూకంపం సంభవించిందట; దాని వివరాలేవీ అందలేదు. అయితే హైద్రాబాదుకు 200 మైళ్లదూరానచిన్న భూకంపపు తాకిడి సంభవించినట్లు నిజామియా అబ్జర్వేటరీలో రికార్డు చేయబడింది. వివరాలు రికార్డు కాగలంత ప్రధానమైన భూకంపం కాదని తెలిసింది. ఎక్కడినుండి ఎట్టి నష్టాల వార్తలూ రాలేదు.

మిడుతల దండ్లవల్ల 6-7వేల ఎకరాలకు దెబ్బ

ఎక్కువగా నష్టపోయినది మహబూబ్‌నగర్ జిల్లా అని మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వెల్లడి

హైద్రాబాద్, అక్టోబరు 21

రాష్ట్రంలో మిడుతల దండ్లవల్ల ఎక్కువగా నష్టపడిన జిల్లా మహబూబ్‌నగరమనీ, యీ జిల్లాలో 2500 ఎకరాల ప్రదేశములో పైర్లు దెబ్బతిన్నాయనీ వ్యవసాయశాఖా మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నేడు విలేఖరులకు తెలిపారు.

గుంటూరు జిల్లాలో మిడుతలవల్ల 2350 ఎకరాలవరకూ, తూర్పుగోదావరి జిల్లాలో వెయ్యి ఎకరాలవరకూ నష్టం సంభవించినట్లు ఆహారమంత్రి చెప్పారు. ఆదిలాబాద్ జిల్లాలో 40 చదరపు మైళ్ల ప్రదేశములో పంటలు దెబ్బతిన్నాయి. శ్రీకాకుళం తదితర జిల్లాలనుండి వివరాలు ఇంకా అందలేదు.

పైర్లకు జరిగిననష్టం గొప్పదికాదనీ గుంటూరు జిల్లాలో నష్టం 5 నుండి 40 శాతం వరకూ ఉందనీ శ్రీరామచంద్రారెడ్డి చెప్పారు. వరిపైర్లు దెబ్బతినలేదు; మిరెట్లు మిర్చి, కొర్ర, కూరగాయల తోటలూ దెబ్బతిన్నాయి. కర్నూలు జిల్లాలోముఖ్యముగా పత్తి, గుంటూరు జిల్లాలో మిరపపైర్లు నాశనమయ్యాయి.

ప్రస్తుతం యీమిడుతలదండ్లుమహారాష్ట్రంలో ప్రవేశించాయి కాబట్టి ఇక భయంలేదని శ్రీరామచంద్రారెడ్డి పేర్కొన్నారు. అయినా నాటి ప్రయాణం గాలివాలునుబట్టిఉంటుందికనుక తిరిగి గాలిత్రోపిడికి ఆంధ్రప్రదేశ్‌లోకి మిడతలు ప్రవేశించినా ప్రవేశించవచ్చునని శ్రీరామచంద్రారెడ్డి తెలిపారు.

విమానంనుండి క్రిమిహారి పొడి చల్లేందుకు విమానాన్ని కోరామనీ మహారాష్ట్రంలో పని చేస్తున్న ఆవిమానము ఒకటి రెండు రోజుల్లో రాగలదనీ ఆయనన్నారు.

మిడుతలదండ్లవల్ల పైర్లు నష్టమైన చోట్ల కలెక్టరు సిఫార్సుచేస్తే శిస్తురిమిషన్ విషయం ప్రభుత్వ మాలోచిస్తుందని ఆయనఒకప్రశ్నకు జవాబిచ్చారు. అయినా నష్టం గడించదగినంత లేదనీ అన్నిపంటలూ ఇంకా మొలకల్లోనే ఉన్నందున రైతులు తిరిగి విత్తడం పారంభించారనీ మంత్రి అన్నారు.

గతవారం చిత్తూరుజిల్లా పర్యటనలో తాను కేంద్ర డిప్యూటీ మంత్రి కృష్ణప్పతోమిడుతలదండ్లవల్ల నష్టాన్ని గూర్చికూడ చర్చించానని శ్రీ రామచంద్రారెడ్డి వెల్లడించారు.

కేంద్రంనుండి అదనపు గ్రాంట్లు

కేంద్ర ఉపమంత్రి శ్రీ కృష్ణప్ప ఇటీవల కొన్నిజిల్లాలలో పర్యటించిన సందర్భంగా కేంద్రం నుండి బావుల త్రవ్వకానికి అదనపుగ్రాంట్లు ఇవ్విస్తానని తెలిపారని కూడా రాష్ట్రాహార మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నేడు వెల్లడించారు. ఇదివరలో కరువు పరిస్థితుల్ని తట్టుకోడానికి కేంద్రం కోటి రూపాయలు మంజూరుచేసి ఉంది. ఈ డబ్బు జనవరినాటికి ఖర్చయి పోతుందనీ అదనపు మంజూరీ అప్పుడులభ్యం కాగలదనీ శ్రీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

రాయలసీమనాయకులు ఇరిగేషన్ ప్రాజెక్టుల అవకాశంలేని ప్రాంతాల్లో బావులు త్రవ్వించాలని శ్రీ కృష్ణప్పను కోరారనీ ఆయన యీ విషయం పరిశీలించేందుకు అంగీకరించారనీ శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 20 వేల టన్నుల అమెరికన్ మిల్లో (ఎర్రజొన్నలు) కోరిందనీ ఆ ధాన్యంమరో 15 రోజులలో రాగలదనీ కూడా శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

——

నియోమైసూర్ కెఫే మేనేజిమెంటువారు ప్రతిసంవత్సరము జరిపే సత్యనారాయణస్వామి పూజ 22వ తేదీ శనివారం సాయంత్రము 7 గంటలకు జరుపుతారు; అందరు వచ్చి ప్రసాదము స్వీకరించాలని కోరబడుతున్నది.

భారతనౌకాదళం శక్తి సామర్థ్యాలు

అమెరికన్ అడ్మిరల్ ప్రశంస

మద్రాస్, అక్టోబర్ 21

అమెరికన్ మధ్య పాశ్చాత్య నౌకాదళం కమాండరు రియర్ అడ్మిరల్ అండ్రూ ఎం. జాక్సన్ గత వారంలో ఇక్కడ పత్రికలవారితోమాట్లాడుతూ అమెరికా ఎన్నడూ యుద్ధానికిదిగదనీ అయితే స్వేచ్ఛా జీవిత విధానాన్ని, వ్యక్తి గౌరవాన్ని కాపాడటానికి ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉంటుందనీ అన్నాడు.

మద్రాసు హార్బర్‌లో లంగరు వేసి ఉన్న అమెరికన్ పశాక నౌక "గ్రిస్విచ్ బే"లో పత్రికా ప్రతినిధుల గోష్ఠి జరిగింది. మంగళవారంవరకూ యీ నౌక మద్రాసులో ఉంది.

అడ్మిరల్ జాక్సన్ పత్రికల వారితో మాట్లాడుతూ, అమెరికన్ రెండవ ప్రపంచయుద్ధానంతరం తనకు తానై ఐచ్ఛికంగా నిరాయుధీకరణకు పూనుకున్నదనీ, అయితే ఇక ఇప్పుడు మాత్రం ఎదుటి వారి ఉద్దేశాలు ఏమిటో నమ్మకంగా తెలుసుకొనే వరకూ అట్లా చేయటానికి ఇష్టపడటం లేదనీ అన్నాడు.

భారత నౌకాదళం చిన్నదే అయినప్పటికీ ఉత్తమతరహా నౌకాదళమనీ "అది అమూల్య రత్నంవంటిది" అనీ ఆయన ప్రశంసించాడు

తాను కొచ్చిన్, కలకత్తా, బొంబాయి చూచాననీ, భారత నౌకాదళ సిబ్బంది శక్తిసామర్థ్యాలు తనకెంతో మెప్పు గొల్పినవనీ అమెరికన్ అడ్మిరల్ అన్నారు. "భారత దేశానికి సుదీర్ఘమైన కోస్తా ఉన్నందున దానికి నౌకాదళం చాల ముఖ్యమైనది" అని ఆయన ప్రస్తావించాడు.

త్వరలో భారత నౌకాదళపు నౌక ఒకటి సౌహార్ద వర్యటనకు అమెరికా రాగలదన్న ఆశాభావం ఆయన వ్యక్తపరచాడు.

నౌకా దళంలో వివిధ యూనిట్లు ఎట్లా కలిసి పనిచేసేదీ, జలాంతర్గాములు జలోపరితల నౌకలతో ఎట్లా సహకరించేదీ అడ్మిరల్ జాక్సన్ పత్రికల వారికి వివరించి చెప్పాడు.

అడ్మిరల్ జాక్సన్ మహాబలిపురం, కంచి వెళ్లి వచ్చాడు కూడా. ఆయన గౌరవార్థం మద్రాసులోని భారత నౌకాదళపు ప్రాంతీయ అధికారి కమాండర్ ఎన్. సాన్పార్ విందు చేశారు.

——

అయూబ్ ప్రకటనకు పాక్ హైకమిషనరు భాష్యం

పిల్లాంగ్, అక్టో 21

ఈమధ్య పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఒక ప్రకటనలో కాశ్మీర్ సమస్య పరిష్కారం కానిదే ఇండియాపట్ల పాకిస్తాన్‌కు విశ్వాసం ఉండదని వెల్లడించిన అభిప్రాయానికి ఇండియాలోని పాక్ హైకమిషనర్ ఎ. కె. బ్రోహి నేడొక భాష్యం చెప్పాడు. నేడాయన విలేఖరులగోష్ఠిలో ప్రసంగిస్తూ అయూబ్ ప్రకటనను ఉభయ ప్రధానుల సంయుక్త ప్రకటన దృష్ట్యా మాత్రమే అవగాహన చేసుకోవాలనీ ఉభయప్రధానుల సమావేశం తర్వాత జరిగిన సంఘటనలేమీ లేవనీ కాశ్మీర్ సమస్య పరిష్కారమైతే ఉభయ దేశాలమధ్య అర్థికసహకార కార్యక్రమాల అమలునకై పాకిస్తాన్ నమ్మకం పెరుగుతుందన్న అభిప్రాయమే అక్కడ అయూబ్ ప్రకటనలో అర్థమనీ బ్రోహి వివరించాడు.

ఇంకా మద్య నిషేధానికి పూనుకోని రాష్ట్రాలు

రెండోపరిణాళికస్థాయిలోనైనా చర్యలు తీసుకోవాలని ఆదేశం

న్యూఢిల్లీ, అక్టో 21

ఇప్పటివరకూ పూర్తి మద్య నిషేధాన్ని ప్రకటించని రాష్ట్రాల్లో మూడో ప్రణాళిక ప్రారంభంనాటికైనా రెండో ప్రణాళికలో పేర్కొన్న విధానరీతిని బహిరంగ ప్రదేశాల్లోను విందులు మున్నగు సమావేశాల్లోను త్రాగుడు నిషేధించడం అమలుపరచాలని కోరబడగలదని తెలుస్తున్నది.

ఆదాయం దెబ్బతినకుండా, అదనపుఖర్చు అవసరంలేకుండా ఈ మద్య నిషేధ కార్యక్రమం అమలుజరుపడాలనికూడా ప్లానింగ్‌కమిషన్ యీవేళ సమావేశమై తలపోసింది.

కేంద్ర ప్లానింగ్ మంత్రి ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడుఅగు శ్రీ నందా, కమిషన్‌సభ్యులు శ్రీమన్నారాయణ, కేంద్ర హోం వ్యవహారాల మంత్రి శ్రీదాతార్ లు యీ సమావేశానికి నేడు హాజరయ్యారు. అన్ని రాష్ట్రాలప్రతినిధ్యంగల మద్యనిషేధ వ్యవహారాల కేంద్ర కమిటీ నవంబరు రెండోవారంలో సమావేశమౌతుంది

నేటి సమావేశంలో ఢిల్లీలో మద్య నిషేధం అమలును గురించి పరిశీలించారు. గత కొన్నేళ్ళుగా మద్యపానము విషయంలో ఢిల్లీలో అమలుపరుస్తున్న నిర్బంధాల వాతావరణం దృష్ట్యా అనంతరచర్యలు తీసుకోవచ్చునని శ్రీనందా అభిప్రాయం వెల్లడించారు. ఢిల్లీలో బహిరంగ స్థలాల్లోను, హోటళ్ళలోను త్రాగుడు అనుమతింపబడదు. ఢిల్లీలో "బార్"లులేవు.

మద్య నిషేధంపై విస్తృత ప్రచారం అవసరమని కూడా శ్రీ నందా భావించారు మద్యనిషేధం నిమిత్తం గల శాసనాలను గట్టిగా అమలు పరచాలని ఆయన కోరారు.

——

సమితి శిశు సంక్షేమనిధి

న్యూయార్కు, అక్టోబరు 21

సమితిలో అమెరికా రాయబారి జేమ్సు జె. వాడ్స్‌వర్తు సమితి శిశు సంక్షేమనిధి ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు 30.21,834 డాలర్ల చెక్కు అందించారు. దీనిలో 1,86,053 డాలర్లను సంక్షేమనిధి 1959 కార్యక్రమానికిఅమెరికాఇవ్వదలచిన విరాళం కనపటికిస్తిగానూ, 28,35,781 డాలర్లను 1960 కార్యక్రమం క్రిందనూ జమకడతారు. 1961 లో మొత్తము 1,2 ,00,000 డాలర్లు అమెరికా ఇచ్చేట్లు ఒప్పుకున్నది.

కాంగో దళాలపై సమితి నిషేధం

సమితి ఆధిపత్యంపై మొబుటు సైనికచర్యకు సిద్ధపడుతున్న పరిస్థితి

లియొపాల్డువిలి, అక్టో 21

కర్నల్ మొబుటు సైనికచర్యలకు సిద్ధపడాల్సిందిగా తన దళాలకు ఆదేశాలిచ్చిన ఫలితంగా కాంగోలోని సమితిఆధిపత్యదళం వారు రాజధానిలోకి కాంగో సేనల ప్రవేశాన్ని నిషేధించారు.

మొబుటు సన్నాహాలన్నీ సమితి అధికారులపై ఉద్దేశించినవేనని సమితి ఆధిపత్యదళం భావించి యీ నిషేధాజ్ఞను జారీచేసింది.

కొన్ని కాంగో నగరాల నుండి లియొపాల్డువిలి చేరుకోడానికి బయలుదేరిన కాంగోదళాల్ని సమితి సేనలు కీలకప్రదేశాలలోనే అటకాయించివేశాయి.

మొబుటు ప్రసంగాలు కల్లోలాన్ని ప్రజ్వలింప జేసేట్లు ఉన్నందున లియొపాల్డువిలి రేడియోస్టేషనులోకి ఈవేళ మొబుటును రానీయకుండా సమితి (ఘనా) దళాలు నిరోధించాయి. దానితో రేడియో స్టేషను చుట్టూ మొబుటుదళాలు వ్యూహంపన్నాయి కాని సమితి హెచ్చరికపై ఆ సేనలు ఉపసంహరింపబడ్డాయి.

మొబుటు తనకు సర్వాధికారాలు సంక్రమింప జేసుకోడానికి ప్రయత్నించి సమితి ఆధిపత్యవర్గానికి పంపిన చతురంశ ప్రణాళికను కూడా సమితి నేడు త్రోసిపుచ్చింది,

——

ప్రపంచ వ్యాప్తంగా — గ్రామాభివృద్ధికి అంతర్జాతీయ కార్మిక సంస్థ కృషి

జెనీవా, అక్టో 21

జెనీవా—అక్టోబరు 24 వ తేదీ మొదలు నవంబరు 4 వ తేదీవరకూ జెనీవాలో జరిగేఅంతర్జాతీయకార్మిక సంస్థ తాలూకు శాశ్వత వ్యవసాయ సంఘ సమావేశంలో ప్రపంచ వ్యాప్తముగా గ్రామీణ జీవిత పరిస్థితులను అభివృద్ధి చేసేటందుకు అంతర్జాతీయ కార్మిక సంస్థ అనుసరించదగు విధాన మేమిటో చర్చిస్తారు. ఆ సంఘంలో 25 దేశాలలోని వ్యవసాయ సంస్థలకు చెందిన 28 మంది నిపుణులు సభ్యులుగా ఉన్నారు.

చౌక ధరకార్ల ఉత్పత్తి; పరిశీలనకై సంఘ నియామకం

న్యూఢిల్లీ, అక్టో 21

పబ్లిక్ రంగంలో చౌకధరకు(ఫ్యాక్టరీ ధర రు. 5 వేలు) కారునుఉత్పత్తి చేసే విషయమై పరిశీలనచేసి 4 మాసములలో తమకు సలహా యివ్వవలసిందిగా కోరుతూ 6 గురు నిపుణులతో కూడిన ఒక సంఘాన్ని కేంద్రప్రభుత్వం వేసినటులు నేడు ప్రకటించింది.

హిందూస్తాన్ స్టీల్స్ మాజీ అధ్యక్షుడు శ్రీ జి. పాండే అధ్యక్షత వహిస్తున్న ఈసంఘంలో వాణిజ్య పరిశ్రమల అదనపు కార్యదర్శి శ్రీ కె.బి. లాల్, అంతర్జాతీయ కార్మికబ్యూరో (భారతశాఖ) డైరెక్టర్ శ్రీ వి.కె. ఆర్. మెనన్, ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. ఎల్. ఫీ, రక్షణ ఉత్పత్తి కంట్రోలర్ జనరల్ కిర్ అడ్మిరల్ డి. శంకర్, వాణిజ్య, పరిశ్రమలశాఖలో సీనియర్ పారిశ్రామిక సలహాదారు డా॥ బి. డి. జాకేశ్ కర్ కలరు.

ఉత్పత్తి ఖర్చులను, ఇందుకై వినియోగించవలసిన దేశ, విదేశ మొత్తం పెట్టుబడులను ఈసంఘము పరిశీలించవలసి వుంటుంది. ప్రభుత్వము ఈవిషయములో శీఘ్ర నిర్ణయము తీసుకొనుటకై ఫ్యాక్టరీకి తగు స్థల నిర్ణయాన్ని వీరు సూచించవలసి వుంటుంది.

...—

ఆదిలాబాద్‌లో సహకార నూలుమిల్లు స్థాపన

పూర్తిగా సహాయంచేయగలనని మంత్రి శ్రీ చంద్రమౌళి హామీ

ఆదిలాబాద్, అక్టో 21

ఆదిలాబాద్‌లో ఒక సహకార నూలుమిల్లు ఏర్పాటునకు తన పూర్తి సహాయాన్ని అందజేయగలనని రాష్ట్ర సహకార మంత్రి శ్రీ కె. చంద్రమౌళి ఇక్కడ మున్సిపల్ కౌన్సిల్ సన్మాన పత్రానికి జవాబిస్తూ హామీ ఇచ్చారు.

తెలంగాణలో ప్రత్తి ఉత్పత్తికేంద్రమైన ఆదిలాబాద్‌లో ఒక నూలుమిల్లు ఏర్పాటు ఆవశ్యకతను మున్సిపల్ కౌన్సిల్ వారు తమ స్వాగత పత్రంలో పేర్కొన్నారు.

సమావేశానికి జిల్లా పరిషదధ్యక్షుడు శ్రీ పి నర్సారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీచంద్రమౌళి జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో కూడా ప్రసంగించి ప్రజాసమస్యల పరిష్కారానికై కాంగ్రెసువారు సాయపడాలనిఉద్బోధించారు. డి.సి.సి.అధ్యక్షులు శ్రీ జి. గంగారెడ్డికూడా ప్రసంగించారు.

——

ఝాన్సీ ఆదర్శ మహిళాసంస్థ తృతీయ వార్షికోత్సవం

ఖందరు, అక్టో 21

ఝాన్సీ ఆదర్శ మహిళాసంస్థ తృతీయ వార్షికోత్సవం 16 వ తేదీ సాయంత్రం జిల్లా కాంగ్రెసు భవనములో శ్రీమంతు యార్లగడ్డ శివరామ ప్రసాద్ బహద్దూరు (ఎం ఎల్. ఎ) అధ్యక్షతన జరిగెను. ఆ సభను శ్రీ మండలి వెంకట కృష్ణారావు (ఎం. పి.) ప్రారంభించిరి. శ్రీయుతులు డాక్టరు కుప్పా వెంకట్రామశాస్త్రి, చిట్టా బాలకృష్ణ శాస్త్రి, మున్నగువారలుపన్యసించిరి.

శ్రీ సన్నాల వేణుగోపాలరావు (మునిసిపల్ ఛైర్‌మన్) పిల్లలకు బహుమతులు పంచిపెట్టిరి. (స్వ. వి.)

ఇకపై జాతర్లలో ఏర్పాట్ల నిర్వహణ

దేవాదాయశాఖ అధీనంచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశము

హైద్రాబాద్, అక్టోబరు 21

తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాల్లోని నదీతటాల వెంట కాలువలు వాగుల ప్రక్కల ఉన్న క్షేత్రాల్లో జాతరలు, ఉత్సవాలు సక్రమముగా జాగ్రత్తగా నిర్వహించే బాధ్యత దేవాదాయ శాఖకు అప్పగిస్తూ రాష్ట్రప్రభుత్వము ఆదేశించింది.

నిధుల వినియోగముకూడా దేవాలయ కమిటీలద్వారా దేవాదాయ శాఖయే అజ్మాయిషీ చేస్తుంది.

జాతర్లు, ఉత్సవాలు జరిగేప్పుడు క్షేత్రాలకు భక్తుల రాకపోకల ఏర్పాట్లు, బోట్లు మున్నగువాటి నిర్వహణ సౌకర్యాలు, ఇతర శాఖల కార్యక్రమాల సమీకరణ మున్నగునవన్నీ ఇకపై దేవాదాయశాఖ నిర్వహించగలదని నేడు రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది.

1957 ఏప్రిల్‌లో భద్రాచలంవద్ద, గత మే నెలలో తంగెడపల్లి జరిగిన రెండు బోటు ప్రమాదాల తర్వాత యీ నిర్ణయాన్నిప్రభుత్వము గైకొనవలసి వచ్చింది.

జాతరలు ఉత్సవాల నిర్వహణకై అన్నిశాఖల కార్యక్రమాల సమీకరణ నిమిత్తము దేవాదాయ, రెవిన్యూ, పోలీసు, వైద్య పబ్లిక్ వర్క్సుశాఖల అధికారులు, పంచాయత్ సమితుల అధ్యక్షులతో ప్రభుత్వము కమిటీలను నియమించగలదు.

కంట్రాక్టర్లకు, సరంగులకు ఎంతమందిని బోటుపై ఎక్కించుకోవలెనో నిర్ధారించి చెబుతారు. రద్దీని ఊహించి 15 రోజులు ముందుగా అదనపు బోట్లకై తెలియజేయాలి. లేకుంటే అవసరాన్నిబట్టి ప్రభుత్వము ఇతరులకు తాత్కాలిక లైసెన్సు లిస్తుంది. అవసరమైతే దేవాదాయ శాఖ ద్వారానే ప్రభుత్వం అదనముగా బోట్లు ఏర్పాటు చేయవచ్చునని కూడా పత్రికాప్రకటనలో

మహారాష్ట్రి ముస్లిం ప్రథమ విద్యా మహాసభలు

సాంగ్లి, అక్టో 21

మహారాష్ట్రి మహమ్మదీయ ప్రథమ విద్యా మహాసభలు ఈ నెల 23, 24 తేదీలలో మీరాజ్‌లో జరుగును.

మహారాష్ట్రి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ ప్రారంభించే సభలకు మాజీ బొంబాయి రాష్ట్రి ఉపమంత్రి శ్రీ ముస్తఫా ఫకీ అధ్యక్షత వహించెదరు. ఈ సమావేశాలలో రాష్ట్రంలోని మహమ్మదీయులు చాలమంది పాల్గొనగలరు.

అదేరోజు సాయంత్రం ముఖ్యమంత్రి మీరాజ్ జిల్లా యువజన కాంగ్రెసు సభలో ప్రసంగించి తర్వాత ఇచటికి 50 మైళ్ళలోనున్న జత్‌లో ఒక బహిరంగసభలో ప్రసంగించెదరు.

మీ పిల్లలను అదుపులో పెట్టండి

ఒక వేళ వారు పుస్తకమును 15 ఇంచుల ఎడముగా పెట్టి చదువు అభ్యాసముగలవారైన, లేక అధికముగా వంగి వ్రాయువారైన, మరియు దూరపువస్తువులను కండ్లు చిట్లించి చూచువారైన, లేక దీపమును ఎదురుగా పెట్టి చదువు, వ్రాయువారైన ఈ పద్ధతుల వల్ల కండ్ల చూపులకు నష్టము కలుగును. ఇట్టిపిల్లలకు క్యాల్షియం లేక పాలు అధికం వాడండి. మరియు వెంటనే ఏ నేత్ర పరీక్షకునితోనైన పరీక్ష చేయించండి.

మేనేజర్ షోరూం:

డాక్టర్ లుఖ్మాన్

(నేత్ర పరీక్షకులు)

జనతా ఆప్టిష్యన్

నిజాంపాహిరోడ్

ఫోన్ నెం: 5141 హైద్రాబాద్

స్త్రీలకు పర్దాపర్పాటు కలదు. కంటి జోడు కొను వారి నుంచి ఫీజు తీసుకొనబడదు.

ప్రకటన

ఇందుమూలకంగా సర్వులకు తెలియజేయుడము ఏమనగా, మహబూబు నగరము ఏగూరు చంద్రయ్యగారు చనిపోయినారు. వారి స్థిరచరాస్తులను గురించి వ్యాజ్యము చేయబడును. ఈ లోపల ఎవరేకాని, బాదేపల్లి మరియుమహబూబు నగరములో ఉన్న ఆస్తులను కొన్నయడల నష్టపడవలసియుండును.

ఇట్లు

సుఖదాదేవి

వ॥ ఏగూరి చంద్రయ్య

రు. 5/- లకు రేడియో

ఈ రేడియో విద్యుచ్ఛక్తి యు బ్యాటరీ లేకుండా శ్రావ్యమైన సంగీతము నిచ్చును. మా నూతన స్కీము ప్రచారమునకై యిది ప్రవేశపెట్టబడుచున్నది. పూర్తి తృప్తి నొసంగును. తేనియెడలడబ్బువాపసు. నిరాశ చెందక వెంటనే ఆర్డర్లు పంపండి.

American Radio House,
Goal Bagh/ (R- 10) Amritsar



తినడానికి భయపడద్దు

హ్యూలెట్స్ మిక్చర్

భోజనానంతరం కలిగే కడుపు నొప్పిని పూర్తిగా పోగొడుతుంది

సి.జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

86/A. నైనియప్ప నాయక్ స్ట్రీట్. మద్రాసు-3

వార్షిక సం॥ కార్తిక శు॥ విదియ
ప 1-51 విశాఖ రా 8-6
రా వ 11-50 మొ: 1-20 వరకు
(శాలివాహన శకము: 30-7-1882)
1960 అక్టోబరు 22 శనివారము

"వినుమి వ్వాక్యము లెవ్వఁడు గొనియాడుఁ బఠించు విప్రకోటికిఁ జెప్పున్ జననాథ వాఁడు దురితంబను దుర్గము నిస్తరించు నక్లేశమునన్."

- భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 అక్టోబరు 22

శనివారము

సంగీత కళ

మన దేశములో సంగీతము చాల ప్రాచీనమైన కళ. అనేక శతాబ్దాలనుండి సంగీత కళ ఆరాధింపబడి అభివృద్ధి జెందినది. సంగీతము వలె జనరంజకమైన కళ మరొకటి లేదని చెప్పినచో అతిశయోక్తి కాజాలదు. శిశువులను, పశువులను, పాములనుగూడ ఆనందింపజేయగల అసాధారణ మహిమ సంగీతానికి కలదను సత్యము సుప్రసిద్ధమైనది. ఒక నాడు రాజాదరణ పొంది అభివృద్ధిగాంచిన సంగీతము గడచిన శతాబ్దాలలో అనేక ఇతర కళల వలెనే అభివృద్ధిలేక కుంటుపడి సన్నగిల్లినది. ఈమధ్య సంగీత, నాటక అకాడమీల ద్వారా, రేడియోలద్వారా సంగీతానికి తిరిగి కొంత ప్రాధాన్యము లభించుచున్నది. గడచిన కొన్ని శతాబ్దాలలో సంపన్నులైన జమీందారులు, సంస్థానాధీశ్వరులు సంగీత కళను కొంత ప్రోత్సహించినప్పటికిని అఖిలభారత స్థాయిలో యీ కళ హెచ్చుగా అభివృద్ధిచెందలేదనియే చెప్పవలసియున్నది. కావున యీనాడు యీ కళను పునరుజ్జీవింపజేయు కృషికి ప్రత్యేక ప్రోత్సాహము లభింపజేయవలసిన ఆవశ్యకత యెంతయో కలదు.

ఈ వారము అఖిలభారత రేడియో సంగీత సమ్మేళనము జరుగుచున్నది. ఈ సందర్భమున వివిధ రేడియో స్టేషన్‌లలో ప్రత్యేక కార్యక్రమాలు ప్రసారము చేయబడుచున్నవి; సంగీతమునుగూర్చి విజ్ఞానదాయకమైన గోష్ఠులు నిర్వహింపబడుచున్నవి. ఈ గోష్ఠులలో పాల్గొనిన విద్వాంసులు భారతీయ సంగీతమునుగూర్చి ప్రకటించిన అభిప్రాయాలు, చేసిన సూచనలు గమనించదగియున్నవి. కేంద్ర ప్రభుత్వ సమాచారశాఖ మంత్రి డాక్టర్ కేస్కర్ గారు బహుభాషా కోవిదులై సంగీత, సాహిత్యములందు మంచి పరిచయము గలిగిన విద్వాంసులు. క్రొత్త ఢిల్లీలో యేర్పాటు చేయబడిన ఒక గోష్ఠిని ప్రారంభించుచు డాక్టర్ కేస్కర్ గారు చక్కని ప్రసంగము గావించియున్నారు. మన దేశములో సంగీతముపట్ల అలక్ష్యము పెరుగుచున్నది. శాస్త్రీయముగా సంగీతము నేర్పించు పద్ధతి ఉత్తర భారతములో తగినంతగాలేదనియు, యీ రంగములో దక్షిణాది కొంత మేలనియు డాక్టర్ కేస్కర్ గారు తెలిపియున్నారు. సంగీతముపట్ల వ్యాపించియున్న యీ అలక్ష్యము యీ కళ యొక్క ప్రమాణాలు తగ్గిపోవుటకు కారణభూతమగుచున్నది. నిజానికి యీనాడు మన దేశములో సంగీతము సందేకాక యితర రంగాలలోగూడ యీ అలక్ష్యము హెచ్చుగా గోచరించుచున్నది. విద్యా ప్రమాణాల వలెనే సంగీత ప్రమాణాలుగూడ పతనమగుచున్నవి. ఈ పరిస్థితిని నివారించవలెననియు, యీ మార్గమున ప్రభుత్వ బాధ్యత తగినంత గలదనియు డాక్టర్ కేస్కర్ గారు స్వయముగా ఉద్ఘాటించియున్నారు. విశేషించి, సంగీత ప్రమాణాలను నిళ్ళయించుటలో ప్రభుత్వము తన బాధ్యతను నెరవేర్చవలసియుండునని డాక్టర్ కేస్కర్ గారు సూచించియున్నారు. ఇతర దేశాలలో ప్రభుత్వ సంస్థలు సంగీత ప్రమాణాలను కాపాడుచున్న నిదర్శనాలను డాక్టర్ కేస్కర్ గారు పేర్కొనినారు. మన దేశములో యీ విధముగా సంగీత ప్రమాణాలు కాపాడుటకు గట్టి కృషి జరుగవలసియుండును. రేడియో స్టేషన్‌లు యీ విషయమై తగు శ్రద్ధ వహించవలసియుండును. కేంద్ర సంగీత నాటక అకాడమీ, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ మొదలైన సంగీత సంస్థలు యీ మార్గమున కృషి జేయవలసియుండును.

ఈ రేడియో సంగీత సమ్మేళనములో పాల్గొనిన సదస్యులు, సంగీత, సాహిత్య, విద్యా ప్రవీణులు నగు శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారు తమ ప్రసంగములో "...సంగీత కళారంగములో త్రిమూర్తులనదగిన త్యాగరాజు, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులు యేర్పాటు చేసిన మార్గాలనే యీనాడు మన వాగ్గేయకారులు అనుసరించుచున్నారు. కాని క్రొత్త దారులు తొక్కుచున్నట్లు కానరాదు" అని తెలిపినారు. సంగీత కళారంగములో విశేషపరిశోధన గావించి, అపారమైన అనుభవము కలిగిన శ్రీ అనంతకృష్ణ శర్మగారివంటి ప్రవీణుల అభిప్రాయాలకు ప్రత్యేకమైన విలువను యీయవలసియుండును. అందుచేత మన వాగ్గేయకారులు నూతన మార్గాలను అన్వేషించుటకు కృషిజేయవలసి యుండును. కృతులతోపాటు స్వరాలు, స్వరజతులు, వర్ణాలు, జావళీలు సంగీత రీతులలో ప్రసిద్ధమైనవి. కాని యీ రీతులన్నిటిలో కృతియొక్కవగా అభివృద్ధిజెంది వ్యాప్తిగాంచినది. కావుననే కృతి పరిణామములో తదితర సంగీత రీతులు మరుగుపడినవని ప్రొఫెసర్ సాంబమూర్తిగారు తెలిపినారు. మనకు చిరకాలమునుండి పరంపరాగతముగా సంక్రమించిన సంగీత సంపదను ప్రమాణాలు పతనము కాకుండునట్లుగా కాపాడి, నూతన మార్గాలను అన్వేషించు కృషి జరుగవలసియున్నది.

హెడ్మాస్టరు బదిలీపట్ల విద్యార్థుల నిరసన

మహబూబ్‌నగర్, అక్టో 21

హెడ్మాస్టర్, శ్రీ సూరిరెడ్డి బదిలీని నిలుపు చేయవలసినదని గద్వాల్ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు అక్టోబర్ 15వ తేదీన చివర పీరియడులో లాంఛన పూర్వకంగా తమ నిరసనను తెలిపారు.

వారు శాంతి పూర్వకంగా తరగతుల నుండి బయటికివచ్చి తర్వాత పట్టణ వీధుల్లో నినాదాలుచేస్తూ ఊరేగింపు తీశారు.

వైమానిక దళం కాల్పుల అభ్యాసం

సొన్నాల్, అద్రిసుపల్లి, ఉడ్డెమర్రి, యాకూత్‌పూర్ గ్రామాల ప్రజలకు హెచ్చరిక

హైద్రాబాద్, అక్టో 11

హకీంపేట జెట్ శిక్షణ విభాగానికి చెందిన వైమానికదళం, ఈ క్రింద పేర్కొన్న తేదీలలో ప్రతిరోజూ 0700 గం॥లు, 1339 గం॥ల మధ్య బాంబుల ప్రయోగం, రాకెట్ కాల్పులతో సహా విమానాల్లో నుంచి భూమి మీదికి కాల్పుల అభ్యాసం జరుపుతుంది:-

1960 నవంబరు 1 నుంచి 5వ తేదీ, 7 నుంచి 12వ తేదీ, 14 నుంచి 19వ తేదీ, 21 నుంచి 26వ తేదీ, 28 నుంచి 30వ తేదీ.

కాల్పులు జరిగే తేదీలలో, కాల్పులు జరుగు సమయంలో పశువులు, మనుష్యులు ఎవ్వరూ ప్రమాద ప్రాంతంలోనికి ప్రవేశించకూడదు. ఈ కాలంలో యీ దళంచేత ఉపయోగింపబడిన పనిముట్లు మొదలైనవాటిని ఎవ్వరూ తాకకూడదు. ఉపయోగించడం చేయరాదు. పేలని తూటాలు కన్పిస్తే వాటిని తాకకూడదు. వాటి సమీపంలోనికి కూడా వెళ్ళరాదు. ఇటువంటి తూటాలు కనిపిస్తే ఆ సమాచారాన్ని వెంటనే గ్రామాధికారికి తెలియజేయాలి వాటిని సైనికాధికార్లచేత కాల్పించడానికిగాను ఆ సంగతిని ఆయన అక్కడికి దగ్గరలోనున్న పోలీసు స్టేషనుకు లేదా స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కార్యాలయానికి నివేదిస్తాడు. పేలని తూటాలు చాలా ప్రమాదమైనవి. ఏ మాత్రం కదలికకైనా అవి పేలడము సంభవిస్తుంటుంది. కాల్పుల అభ్యాసం మూలముగా వ్యక్తులకూ, ఆస్తులకూ ఏమైనా నష్టం కలిగితే నష్టపరిహారంకొరకు దరఖాస్తులు కాల్పులు జరిగే కాలంలో సైనికాధికార్లనెంటు వుండే రెవెన్యూ అధికారికి దాఖలు చేయాలి. నష్టంకలిగిన వారం రోజులలోపుగా దరఖాస్తులు పెట్టుకోవాలి. సరిహద్దు రేఖపైగల గ్రామాలు ఇవి:- 1. సొన్నాల్, 2. అద్రిసుపల్లి, 3. ఉడ్డెమర్రి, 4. యాకూత్‌పూర్.

ఏ గ్రామాన్నీ ఖాళీ చేయనవసరం లేదు. ప్రమాద ప్రాంతంలో వుండే సరిహద్దు రేఖపైగల గ్రామాల కాలూకు మోటబావులవద్ద కాల్పులు జరుగు సమయంలో పని నిలిపి వేయబడుతుంది.

ఆంధ్ర ప్రాంతం నుండి మిడతలదండు తరలింది

ఒరిస్సా, మహారాష్ట్రాల్లో ప్రవేశం

హైద్రాబాద్, అక్టో 21

విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం, విజయనగరంలందును శ్రీకాకుళం జిల్లా చీపురుపల్లి తాలూకాయందును వ్యాపించిన మిడతలదండు ఈశాన్య మార్గంగా ఒరిస్సా వైపు మరలింది. ఈ దండునకు ఒరిస్సా యందలి కోరాపుట్టి జిల్లా గురి కాగలదనీ దాని నరికట్టుటకై జాగ్రత్తపడవలెనని ఒరిస్సా వ్యవసాయశాఖ డైరెక్టర్ సరిహద్దు ఆఫీసర్లను కోరాడు.

ఆదిలాబాదునందలి మిడతలదండు ఉత్తర సరిహద్దునందలి పేన్‌గంగా నదినిదాటి మహారాష్ట్రయందలి వేణి తాలూకాలో ప్రవేశించింది. ఈ దండును గురించి యోత్‌మల్ కలెక్టర్ హెచ్చరింపబడినాడు.

బట్టలవర్తక గుమాస్తాలు

కార్మికమంత్రికి విజ్ఞప్తి

విజయవాడ, అక్టో 21

బట్టల వర్తక గుమాస్తాల సంఘం ఇటీవల ఆంధ్ర కార్మిక మంత్రికి ఒక మెమొరాండం సమర్పించారు.

పదిసంవత్సరాల క్రిందటి కన్న జీవితావసరాలయిన ఆహారధాన్యాల ధరలు విపరీతముగా పెరిగినాయి. కాని గుమాస్తాల జీతములు యెప్పటి కంటే శాతంమాత్రమే పెరిగినాయి. అందువలన గుమాస్తాలు చాలాకష్టాల పాలవుతున్నారు. ప్రభుత్వం సవరించాలనుకొంటున్న చట్టం దుకాణాల నిర్వహణకు సంబంధించినదే కాని గుమాస్తాలకు సంబంధించినది కాదు. కాబట్టి ప్రభుత్వం ప్రతిపాదించే సవరణలలో ఈ క్రింది సవరణలను గూడ కలపాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సంఘంవారు తీర్మానించారు.

కనీస వేతనాల చట్టం గుమాస్తాలకు కూడ వర్తించాలి.

గుమాస్తాల జీతాల్ని నాల్గవ వంతు పెంచి వెంటనే అమలుజరపాలి.

జీవితభీమా సౌకర్యం ప్రావిడెంటు ఫండు మొదలగు సౌకర్యాలు గుమాస్తాలకు గూడ కలిగించాలి.

గుమాస్తాలను పనిపైముకు మించి పనిచేయాలని ఒత్తిడి చేస్తున్నారు. కాబట్టి విరామంగల దుకాణాలలో 12 గం॥ విరామంలేని దుకాణాలలో పదిగంటలుమాత్రమే గుమాస్తాలు పని చేయాలి. (స్వ-వి-)

టెక్స్‌టైల్ అసోసియేషన్ మహాసభలు

సికింద్రాబాదు, అక్టో 21

ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ అసోసియేషన్సు చతుర్థ మహాసభలు సికింద్రాబాదు క్లాత్ మర్చంట్సు అసోసియేషన్ వారి ఆధ్వర్యములో శ్రీ జూలూరి వీరేశలింగంగారి అధ్యక్షతన అక్టోబరు 15, 16 తేదీలలో జరిగినది. హైద్రాబాద్ పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ వేద ప్రకాశ్‌దుసాజ్‌గారు సభకు ప్రారంభోత్సవం జరిపారు. సికింద్రాబాదు వర్తకప్రముఖులు శ్రీ బెల్లె జగదీశ్వరయ్యగారు పతాకోత్సవము జరిపారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ అమ్మనబోలు నాగభూషణంగారుప్రతినిధులను ఆహ్వానించారు. ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ సాలికె నాగేంద్రరావుగారు యీ మహాసభల ప్రాముఖ్యమును గురించి వివరించారు. సుమారు 250 మంది డెలిగేట్లు, వర్తకులు రాష్ట్రమందలి వివిధ పట్టణములనుండి హాజరయ్యారు. వివిధ జిల్లాలనుండి వచ్చిన ప్రముఖవర్తకులు, బట్టలధరల నిర్ణయంలో మిల్లుల యజమానులు అనుసరించిన విధానమును ఖండించారు. శ్రీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావు శ్రీ గ్రంథి లక్ష్మణస్వామి శ్రీ గెల్లా కేశవరావు శ్రీ అత్యం మామిళ్లయ్య, బెల్లె కుమారస్వామి మున్నగు ప్రముఖ వర్తకులు మిల్లుయజమానులు గావించిన నిర్ణయమువల్ల ప్రభుత్వ ఆశయము ఈడేరకపోవుటయే గాక తోడివర్తకులకు అమితనష్టము కలిగిందన్నారు. సుమారు ఆరుగంటల పాటు జరిగిన మహాసభలో సుదీర్ఘచర్చలు జరిగిన అనంతరం నాలుగుతీర్మానాలుగావించి ఈ విషయములో అవసరమయిన ఎడల కేంద్రప్రభుత్వము వారి వద్దకు డెలిగేషన్ వెళ్ళుటకు నిర్ణయించారు. అసలు వ్యాపారమునే కుంటుపడచేయు మిల్లు యజమానుల నిర్ణయమును ప్రతిఘటించుటకు ఎల్లప్పుడు సంసిద్ధులుగా యుండుటకు నిర్ణయించారు. పలుప్రాంతములనుండి వచ్చిన సందేశములను ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ కోకల రాజయ్యగారు చదివి వినిపించారు. ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ సాలికె నాగేంద్రరావుగారి వందనసమర్పణతో మహాసభ ముగిసింది.

వెనుకబడిన తరగతుల సంక్షేమం

ఈనెల 24వ తేదీన రాష్ట్ర మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 21

తృతీయ పంచవర్షప్రణాళికలో సాధారణ అభివృద్ధి పథకాలలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల వారికి తగువాటా లభించడానికి తీసుకోతగు చర్యలను నిర్ణయించేందుకుగాను "వెనుకబడిన తరగతుల" సంక్షేమ వ్యవహారాలు చూస్తున్న రాష్ట్ర మంత్రులు ఇక్కడ యీనెల 24, 25 తేదీలలో సమావేశ మవుతున్నారు.

దేశీయాంగమంత్రి శ్రీ గోవింద వల్లభ్‌పంత్ యీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ప్రత్యేక బహుళార్థ సాధక ఆదివాసుల బ్లాకులను గురించి దర్యాప్తు జరిపిన ఎల్విన్ కమిటీ సిఫార్సులను కూడా యీ సమావేశంలో రాష్ట్ర మంత్రులు చర్చిస్తారు.

"వెనుకబడిన తరగతుల" సంక్షేమ వ్యవహారాలు చూస్తున్న రాష్ట్రమంత్రులు గతసారి ఢిల్లీలో జనవరి 31వ తేదీన సమావేశమయ్యారు.

ఫిల్ముల ఆర్థిక సహాయ కార్పొరేషను

ఋణసహాయానికి దరఖాస్తులు పంపే విధానం

బొంబాయి, అక్టో 21

ఫిల్ముల ఆర్థిక సహాయ కార్పొరేషన్ ఋణంకోరుతూ వచ్చే దరఖాస్తులను స్వీకరించడానికి ఏర్పాట్లు పూర్తిచేసింది.

కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నెలకొల్పిన యీ కార్పొరేషను కార్యాలయం ఇటీవలే బొంబాయిలోని వాల్కేశ్వర్ రోడ్డులోగల కొత్తభవనానికి తరలించబడింది.

ఋణంకోసం దరఖాస్తులు (అచ్చు దరఖాస్తుఫారాలు కార్పొరేషను కార్యాలయంలో లభ్యం కాగలవు) మూడు ప్రతులుగా, వాటితో 250 రూపాయల రుసుముపంపాలి. దానికితోడు రు.25వందలు ధరావతుకూడా పంపాలి. ఆ దరఖాస్తు కార్పొరేషను కార్యాలయానికి చేరిన 15 రోజుల లోగా ఉపసంహరించుకున్నా లేక ఋణం మంజూరు కాకపోయినా లేక దరఖాస్తువచ్చిన ఆరు నెలల లోగా ఋణం మంజూరుకాకపోతే దరఖాస్తును ఉపసంహరించుకున్నా ధరావతు మొత్తం వాపసు ఇవ్వబడుతుంది. దరఖాస్తులు కార్పొరేషను కార్యదర్శికి పంపాలి. మూడు అచ్చు దరఖాస్తు ఫారాలసెట్టును, మూడురూపాయలు చెల్లించి పొందవచ్చును.



ఈ పదుడిసెంబరు నుంచి పాటియాలాలోని యాదవేంద్ర స్టేడియంలో క్రీడా శిక్షకులను తర్ఫీదు చేయడం ఇండియాలో ప్రథమంగా ప్రారంభమౌతుంది. ఈ చిత్రంలోనిది స్టేడియంలోని ఒక పార్శ్వం.

ఇంగ్లండులో లంచగొండితనం

లంచంలేకున్నచో భారతీయునకు ఉద్యోగం సున్న

లండన్, అక్టో 21

బర్మింగ్‌హాం కాంటెంట్రీ, వెస్టుబ్రాంవిచ్ యితర మిడ్‌లాండ్ నగరములందలి గొప్ప ఫ్యాక్టరీలలో ఉద్యోగ సంపాదనలో లండను లిచ్చుటకు ఒత్తిడి చేయబడిన భారతీయులు, పాకిస్తానీయులు, వెస్టుఇండియన్లు అట్టి లంచగొండి ఆరోపణల ఋజువు చేయుటానికి తగిన సమాచారాన్ని ఇవ్వవలెనని కోరబడినారు. ఈ ఫ్యాక్టరీలందు భారతీయులు, పాకిస్తానీయులు వేలసంఖ్యలో నున్నారు. 2 వందలమంది భారతీయులు, పాకిస్తానీయులు పనిచేయుచున్న ఒకఫ్యాక్టరీ ఫోర్మన్‌పై లంచగొండితన మారోపించటంవల్ల అతను రాజీనామాచేశాడు. తత్పర్యవసానమే యీ విచారణ.

తమ అజ్ఞానాన్ని ఆధారముగా తీసుకొని కొందరు నిర్దాక్షిణ్య పరులు లాభం పొందుతున్నారని బర్మింగ్‌హాం భారతీయ సంఘ కార్యదర్శి శ్రీ డి. ఆర్. ప్రేమ్ తెలిపారు.

వారమునకు పదిపౌండ్ల వేతన సంపాదనకయి 30 పౌన్లు లంచమిచ్చిన యొక భారతీయుడు లంచమిచ్చుట ఒక ఆచారమేమో ననుకున్నాడట.

తగుఆధారములను సమకూర్చిన ఎడల చర్యతీసుకోగలమని బర్మింగుహాం పోలీసు ఉన్నతాధికారి తెలియజేశాడు.

యు.ఎస్.ఎయిర్‌లైన్స్ ప్రయాణాలు పెంచడంపై సంప్రదింపుల వైఫల్యం

వాషింగ్‌టన్, అక్టోబరు 21

భారతదేశంలోని ప్రధాన నగరాలకు యు.ఎస్.ఎయిర్ లైన్స్ విమానాలను ఎక్కువమార్లు నడిపే విషయమై సంప్రదింపులు జరుపడంలో యునైటెడ్ స్టేట్సు ఇంతవరకు విఫలమైనదని స్టేట్ డిపార్టుమెంటు నేడుపేర్కొన్నది. ఈసంప్రదింపులు ఢిల్లీలో అక్టోబర్ 3 నుండి 19 వరకు జరిగాయి.

పలకల కార్మిక దుస్థితి

మార్కాపురం, అక్టోబరు 21

మార్కాపురము ప్రాంతాలలోని దేశ ప్రఖ్యాతమైన గృహ పరిశ్రమయగు రాతిపలకల పరిశ్రమవలన ఈ ప్రాంతీయులు సుమారు 10000 కార్మికుల జీవనోపాధి జరుచుండెను. ఈ పరిశ్రమకు వలయు ముడిరాయిఇచ్చటికి మూడు మైళ్ళ దూరమునగల వెంకటగిరి రాజాగారి పలకల రాయి గనులలో దొరకుచుండెడిది, జమీను ప్రభుత్వకైవసమయిన తదుపరి పలకల రాయిగనులు మూసివేయగా కార్మికుల ఆందోళన ఫలితంగా ప్రభుత్వమే పర్మిటుపద్ధతి ప్రవేశపెట్టి తద్వారా 5, 6 మాసములలో అనగా 1959 సెప్టెంబరు 23వ తేదీ మొదలు 1960 ఏప్రిల్ 13వతేదీవరకుసుమారు 25000 రూపాయలు ప్రభుత్వానికి లభించుటేగాక బహు కార్మిక జనానికి జీవనోపాధి కలిగింది. కాని ఆకస్మికంగా పలకల గనులలో పనిలేనందున అనేక వేల కార్మిక జనానికి జీవనోపాధి లేకుండుట పరిశ్రమ స్తంభించిపోవుట జరిగింది. ఇందు విషయమై ప్రభుత్వానికి అనేకవిధాలుగామహజర్ల రూపకంగాను, తంతివార్తలద్వారాను సమక్షములోను తెల్పుకొని తిరిగి గనులలో పనిప్రారంభించే నడుపాయము చేయవలసిందని అర్థించారు కాని ఇంతవరకూ జరుగలేదు. కాన పరిస్థితులు చక్కబడుటకు ప్రభుత్వము వెంటనే తగుచర్య తీసుకొని గనులలో పని ప్రారంభించేటట్లు చేయటము అవసరము.

తూర్పుపాకిస్తాన్‌లో మృతులసంఖ్య

ఢాక్కా, అక్టోబర్ 21

తూర్పు పాకిస్తాన్‌లో ఆమధ్యవచ్చిన తుఫాను మరియు ఉప్పెనవల్ల మరణించిన వారిసంఖ్య 5 వేలవరకు పెరిగింది.

ఇండియా-చైనా సరిహద్దు సంప్రతింపులు

నవంబరు మొదటివారంలో రంగూన్‌లో జరుగగలవని ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, అక్టో 21

ఇండియా-చైనా సరిహద్దు సమస్యపై అధికార స్థాయిలో జరిగే సంప్రదింపులు తుదిమారుగా నవంబరు మొదటి వారములో జరుగుతాయని ప్రధాని నెహ్రూ నేడు తెలిపారు.

ఈసంప్రతింపులు రంగూన్‌లో జరగాలని భారత దేశమే సూచించిందని ఇది చైనాకు, ఇండియాకు అనుకూలముగా ఉండగలదని తమ రాజధానిలో ఈ సమావేశాన్ని యేర్పాటు చేయించడానికి బర్మా ప్రభుత్వము గూడా అంగీకరించినదని ప్రధాని తెలిపారు.

నేడు నెహెలూరిపే పత్రికాసమావేశంలో మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ రంగూన్‌లో ఈసమావేశం జరుగుతున్నదంటే బర్మా ప్రధానియును ఏమయినా మధ్యవర్తిత్వము జరుపుతాడనికాదని అట్టిదేమీ లేదని స్పష్టంచేశారు.

అగ్రరాజ్యాల కీచులాటల నుండి తమదేశాన్ని దూరముంచి శాంతిస్థాపనకు లావోస్‌లో ప్రధానె సోవన్నా ఫూమా కృషిచేస్తుండటాన్ని ప్రధాని నెహ్రూ ప్రశంసించారు. శ్రీ ఫూమా ఈకృషిలో విజయం సాధించగలరని ఆశించారు. లావోస్‌లో శాంతి ఏర్పడక పోతే కాంగోలో వలె క్లిష్టస్థితి ఏర్పడగలదని హెచ్చరించారు.

ప్రపంచ యుద్ధం తప్పనిసరి అని తాముభావించడంలేదని ఐనా ప్రజలు వాంఛించకుండానే ఇట్టి ప్రళయాలు సంభవిస్తే సంభవించవచ్చునని భారత ప్రధాని అభిప్రాయపడినారు. యేదయినా సంఘటనవలన యుద్ధం ఏర్పడగల ప్రమాదం చాలా అధికముగా ఉన్నదని దీనిని తేలికయినదిగా తీసుకొనబీలులేదని అన్నారు. అగ్రరాజ్యాల మధ్య అనుమానాలు, భయసందేహాలు అధికంగా ఉన్నాయి. ఈ పరిస్థితులలో కలుషిత వాతావరణములో ఏక్షణమైనా ఏ సంఘటనైనా యుద్ధానికి దారితీయగలదు అని వీరు అన్నారు. ప్రధాని నెహ్రూ ఇంకా ఇలా తెలిపారు:

"ఐక్యరాజ్య సమితికి నేను వెళ్ళకముందు ప్రపంచపరిస్థితి ఎంత చెడుగా ఉన్నదో ఇప్పుడూ అలాగే ఉన్నది. అయితే ఇప్పుడు ఒకటి జరిగినది. ఆ పరిస్థితి ఎంత చెడుగా ఉన్నదో దాని తీవ్రత గమనించనైనది.

నిరాయుధీకరణ అణ్వాయుధాల నిషేధం, వాని కంట్రోలు మూడు నాలుగు సంవత్సరాలలో జరగాలి. పరిస్థితులను ఇలానే కొనసాగనిస్తే అణ్వాయుధాలు ఇంకా పెక్కుదేశాలలోనికి వెళ్ళి పరిస్థితులను అదుపు చేయడం కష్టం కాగలదు.

కటాంగాలోని సభ్యులతో సహా కాంగో పార్లమెంటును సమావేశమవ నివ్వాలి. అప్పుడే ఈ సమస్యకు పరిష్కార మార్గము లభించగలదు. కాంగోలోని సమితి ప్రతినిధులుఇందుకే కృషిచేస్తున్నారు. రిపబ్లిక్ గా రూపొందుటకై దక్షిణాఫ్రికాలో తీసుకోబడిన రెఫరెండం వలన కామన్ వెల్తు సంబంధాలలో తీవ్రమైన పరిణామాలు యేర్పడగలవు. ఈ రెఫరెండంలో అందరికీపాల్గొనేఅవకాశం ఇవ్వబడలేదు. కామన్‌వెల్తు ప్రధాన మంత్రుల సమావేశం వచ్చే వసంత కాలములో జరుగనున్నది, అప్పుడు ఈ అంశాలన్నీ చర్చకు రాగలవు.

భారతదేశంలో పంజాబీ సూబా యేర్పడబోదు. భారతదేశపు సరిహద్దులలో రోడ్ల నిర్మాణానికై హెలికాప్టర్‌లను ఇతరయంత్రసామగ్రిని రష్యానుండి కొంటుండటం కేవలం వాణిజ్యపరమైనదే గాని ఇది సైనిక సహాయంగా ఏమాత్రం భావించుటకు అస్కారం లేదు.

నల్లగొండ పార్లమెంటరీ బై ఎలక్షన్

కాంగ్రెసుఅభ్యర్థిగా శ్రీ కాశీరాం

హైద్రాబాద్, అక్టో 21

నల్లగొండ పార్లమెంటరీ నియోజకవర్గం నుండి లోకసభ రిజర్వుడు స్థానానికి బై ఎలక్షన్‌లో పోటీచేయుటకు కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ కాశీరామ్‌ను నిర్ణయించినట్లు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నరోత్తమరెడ్డి నిన్న యిచట తెలిపారు. శ్రీ కాశీరాం పేరును ప్రదేశ్ కాంగ్రెసు ఎలక్షన్ కమిటీ సిఫార్సు చేయగా పార్లమెంటరీ బోర్డు ఒప్పుకుంది. ఈ బై ఎలక్షన్ శ్రీ రాజయ్యగారి మరణంవల్ల భంగపరించింది. నామినేషన్ పత్రాలను సమర్పించుటకు తుది తేది 21 అక్టోబర్. కమ్యూనిస్టుపార్టీ యీఎన్నికల్లో పోటీ చేయుటలేదు.

మజ్లిస్‌లో చీలికలు; నూతనముగా ఇత్తెహాద్ పార్టీ నిర్మాణం

హైద్రాబాద్, అక్టో 21

హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ టిక్కటుపై పోటీచేసి ఎన్నికైన కార్పొరేటర్లు 6 గురు ఆ సంస్థ నుండి కొన్ని కారణాలవల్ల విడిపోయి ఇత్తెహాద్ పార్టీని ఏర్పాటు చేశారు. ఈ పార్టీ కార్యవర్గము దిగువ విధముగా ఏర్పడ్డది:-శ్రీయుతులు నయీమతుల్లా ఖాన్ సిద్దిఖి (అధ్యక్షుడు), పి. ఈశ్వరయ్య (ఉపాధ్యక్షుడు), మహమ్మద్ అహమ్మద్ (కార్యదర్శి), మహమ్మద్ జాఫర్ (ట్రెస్, ఖర్ ఖున్‌ద్ అలీ ఖాన్ (కోశాధికారి), జమీల్ అహమ్మద్ బేగ్, (న్యాయ సలహాదారు).

మునిసిపాలిటీలో ఏ ఇతర వర్గానికి చెందనివారు ఇందులో చేరుట కర్హులని వారు తెలిపారు.

పాకిస్తాన్‌లోని మిగులు అంగబలం

ఉపయోగానికయి కమిషన్ నియామ

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఆదివారం, అక్టోబర్ 23

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 "అమరవాణి" (విజయవాడ నుండి రిలే), 7-30 మీరాఉదయవర్, 7-45 సంగీతశిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్ట్యూస్, 8-35 మీరా ఉదయవర్: ఖయాల్, 8-45 పిల్లలకు కొత్త పాటలు, 9-00 "బస్తీలోలేలే" 9-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-45 విరామ సంగీతం, 1-50 తె-వా, 2-00 నారాయణరావు వ్యాన్, 2-10 ఉ-వా, 2-20 బాల వినోదం, 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి" ఒప్పందాలు (నాటిక), 7-00 తె-వా 7-15 కన్నడశ్రోతలకు, 7-30 మీకన్తు నాటిక (ఉర్దూ), 8-00 చిత్రసీమ, 8-30 రాష్ట్రపతిసందేశం ఆంగ్లములో. 8-50 (ఢిల్లీనుండి రిలే), 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 మీరా ఉదయవర్: ఖయాల్, 10.00 రేడియో సంగీత్ సమ్మేళన్ (ఢిల్లీనుండి రిలే), 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు - బి

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 పద్మాగోపాలకృష్ణన్. 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎవలె. 2-10 శాస్త్రీయసంగీతం, 2-20 హైద్రాబాద్ ఎ వలె, 3-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము సుగాలీలు (రూపకం), 7-00 తె.వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 పద్మాగోపాలకృష్ణన్, 8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-15 ఘనరాగ పంచక గానం ఎం. బాలకృష్ణఅయ్యర్ వయొలిన్, 9-30 హైద్రాబాద్ ఎవలె, 10-00 వయొలిన్ యుగళం: పరూర్ సుందరంఅయ్యర్, ఎం.ఎస్. గోపాలకృష్ణన్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

వలసదేశాలకు స్వాతంత్ర్యం

సోవియట్ ప్రతిపాదనకు ఇండియామద్దతు

న్యూయార్క్, అక్టోబర్ 21

అన్ని స్వతంత్ర దేశాలకు వెంటనే స్వాతంత్ర్యం ఇవ్వాలన్న రష్యాప్రతిపాదనను భారతదేశం బలపరచినది. సమితి ధర్మకర్తృత్వ కమిటీలో భారత ప్రతినిధి తె.ఎన్. సాహ్ని ఈ ప్రతిపాదనను బలపరచారు. అస్వతంత్రదేశాలను త్వరగా విముక్తం చేయనిది అవి ఆర్థిక సాంఘిక విద్యారంగాలలో అభివృద్ధిని సాధింపలేవని శ్రీసాహ్ని అభిప్రాయపడినారు.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 అమరవాణి, 7-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందము, 7-45 సంగీత శిక్షణ. 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాల వెల్లి, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 అన్న-తమ్ముడు రేడియో సంక్షిప్త శబ్ద చిత్రము, 1-30 వాద్య సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె- వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఉభయకుశలోపరి, 7-45 లలితసంగీతం: చిత్తూర్ వి. జయరామ్, 8-00 శకుంతలా రామన్ ఎ. రామస్వామి: వయొలిన్ డి. రామమోహనరావు: మృదంగం, 8-30 రాష్ట్రపతి సందేశం (ఆంధ్రములో) 8-50 ఢిల్లీనుండి రిలే, 9-00 ఆం-వా. 9-15 లలితసంగీతం ఆర్. కనకవల్లి, 9-30 లలిత సంగీతం, 10-00 దత్తాడ పాండురంగరాజు, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

గ్రామ వార్తలు

స్వయం పరిపాలనా దినము

జోగిపేట అక్టో 21

ప్రతి సంవత్సరమువలెనే ఈ సంవత్సరము కూడ మా జోగిపేట ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలనా దినమును విజయవంతముగా జరిపిరి.

విద్యార్థి సంఘాధ్యక్షులగు శ్రీ ఉ. నర్సింలుప్రధానోపాధ్యాయులుగాను, శ్రీ ఎం. సోమరెడ్డి మాధ్యమిక తరగతుల నిరీక్షకుడు (నిగ్ రాన్ కార్) గాను ఇతర 30 మంది విద్యార్థులు సహాయోపాధ్యాయులుగాను మరి కొందరు బంట్రోతులుగాను తమ తమ పదవుల క్రమముగా నిర్వహించిరి.

శ్రీ బస్వమాణయ్య (ఎం.ఎల్.ఏ) స్థానిక కోర్టు న్యాయాధికారిగారు, న్యాయవాదులు, పురప్రముఖులు, విద్యాభిమానులు పలువురు దర్శించి సంతసించి ప్రతి నిత్యముగూడ యిట్టి క్రమశిక్షణము సమయ పాలనము కార్యనిర్వహణ దీక్షను ఊపించుచు పాఠశాలాభివృద్ధికి తద్వారా దేశాభివృద్ధికి సహాయపడుచు భావి భారత సౌధనిర్మాణ నిర్వాహకులుగా సిద్ధము కావలెనని సలహా నొసంగిరి.

ఉన్నత తరగతులకు బోధించిన వారిలో శ్రీ జె. సంగమేశ్వరరెడ్డి, శ్రీ పి. శివకాంతంగారలను ప్రథమ ద్వితీయులుగాను మాధ్యమిక తరగతులకు బోధించిన వారిలో శ్రీ ఎ. అడివప్ప, శ్రీ మహమూద్ అలీగారలు ప్రథమ ద్వితీయులుగాను న్యాయనిర్ణేతలు నిర్ణయించిరి.

విద్యార్థులకు స్వయం పరిపాలనయందు అనుభవము కలిగించుట ఉపాధ్యాయుడు తరగతిలో ఎదుర్కొను సమస్యల నవగాహన నొనరించుట ఈ స్వయం పరిపాలనా దినము ఉద్దేశము.

విద్యార్థి సంఘ కార్యదర్శి ధన్యవాదములతో ఈ స్వపరిపాలనా దినము సమాప్తము నొందినది.

ప్రాంతీయ వైద్యశాలల దుస్థితి

తగు సహాయం కల్పించాలని

జిల్లా పరిషత్ ఛైర్మన్ అభ్యర్థన

నల్లగొండ, అక్టో. 21

నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ జి.యస్. రెడ్డి ఒక ప్రకటనలో ఈ విధముగా పేర్కొన్నారు; నల్లగొండ జిల్లా బోర్డు ఆధ్వర్యములో 1958 సంవత్సరములో మంజూరీ ఐన రూరల్ డిస్పెన్సరీలు యింతవరకు ఇందుకు సంబంధించిన స్పెషల్ ఆఫీసర్ శాంక్షన్ ఇవ్వనందున గ్రామాలలో వైద్య సౌకర్యాలు సంపూర్ణంగా చేయలేక పోతున్నాము. మంజూరి కాబడిన 16 వైద్యశాలలకు జిల్లా పరిషత్ వారు, పంచాయతీ సమితివారు మందులఖర్చునుభరించడానికి సిద్ధంగా యున్నా నియమింపబడిన 12 గురు వైద్యులకు ఆరునెలల నుంచి జీతభత్యములు లేవు. గ్రామాలలో జీతభత్యాలు లేని వైద్యులు తమ కర్తవ్యాన్ని ఎలా నిర్వహించగలరు?

ఈపరిస్థితి జిల్లా పరిషత్‌కు పంచాయత్ సమితులకు చాలా బాధను కలిగించుచున్నది. ప్రజానీకము నుంచి ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ఫలితం ఇదేనా అనేప్రశ్నలు వస్తున్నవి. ఎన్ని పర్యాయములు ఈవిషయానికి సంబంధించిన అధికారులకు వ్రాసినా అంతులేని ఆలస్యం జరుగుతున్నది. మందుల సప్లయికి శాంక్షన్‌కూడ యింతవరకు రాలేదు. మరియు వైద్యశాలలలో దాయాల ఏర్పాటుకు యెన్నిసార్లు వ్రాసినా యేవిధమయిన సమాధానము లేదు. 14 వైద్యశాలలలో దాయాల ఏర్పాటు గావించవలసిఉన్నది. ఇప్పటికయినా ఇందుకు సంబంధించిన వైద్యశాఖవారుతమజాప్యానికి స్వస్తి చెప్పి ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు అనుగుణముగా తగు నిర్ణయాలు చేసి పై ఉదాహరించిన విషయాలకు తగు యేర్పాటు చేయగలరని అభ్యర్థిస్తున్నాను.

లియోపాల్డు విల్లి గవర్నర్ అల్టిమేటం

మొబుటు సైన్యం అరాచకం మానాలని

లియోపాల్డువిల్లి, అక్టోబర్ 21

కర్నల్ జోసెఫ్ మొబుటు తన సైన్యాన్ని రాజధాని కృత్యములుచేయకుండ 24 గంటలలో అదుపులో పెట్టనట్లయితే లియోపాల్డువిల్లిని స్వతంత్ర రాష్ట్రంగా ప్రకటిస్తానని గవర్నర్ కామిటాటు హెచ్చరించారు. పత్రికా ప్రతినిధుల సమావేశములో మాట్లాడుచూ నిన్నటినుండి లియోపాల్డువిల్లి నగరంలో ఆయుధాలతో నిషేధము ప్రకటించబడినట్లు ఆయన తెలిపారు. నగరంలో 3 రోజులపై కర్ఫ్యూ ప్రకటించబడింది. అన్ని వార్తాపత్రికలు, యితర పత్రికలు నిన్నటినుండి ఒక మాసంవరకు నిషేధించబడినట్లు గూడ గవర్నరు తెలిపారు. సైన్యమును తన అధీనంలోకి తీసుకొని అదుపులోపెట్టుటకై కర్నల్ మొబుటుకు తానొక జాబువ్రాశాననీ, ఉత్తర్యుకై నిరీక్షిస్తున్నాననీ, ఆయన తెలియజేశారు.

ఆదివారము రాత్రి కాంగోలి సైనికులు నగరములో దాడిచేసి చాలా మందిని హింసించుటేగాక స్త్రీలను చెరచారని ఆయన తెలిపారు. సైన్యం యిట్టి అరాచక కృత్యాలు మానకున్నట్లయితే లియోపాల్డువిల్లి నివాసులు సురక్షితంగా యుండుటకు న్యూట్రల్ ప్రాంతమునకు తరలివెళ్ళాలని గూడా గవర్నర్ తెలిపారు.

దాను హత్యకేసు

హైకోర్టుకు నిందితుల అపీలు

హైద్రాబాద్, అక్టోబరు 21

"దాను హత్యకేసు" సందర్భంగా దోషులుగా హైద్రాబాద్ డివిజన్ ప్రిన్సిపల్ సెషన్సుజడ్జి శ్రీఉమావతి రావుచే నిర్ణయింపబడిన ముద్దాయిలు నిన్న న్యాయమూర్తులు శ్రీపి.జగన్మోహనరెడ్డి, శ్రీ మునికన్నయ్యలతో కూడిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచిముందు అప్పీలును దాఖలు చేశారు.

దోషులలో ముగ్గురైన రాములు, చిన్నస్వామి, ఎల్లయ్యలకుజీవితఖైదు, బాలరాజ్, కిషన్‌సింగ్, పెంటయ్య, తులసీదాసులకు ఆరేండ్ల కారాగార వాస శిక్ష విధించారు.

ముద్దాయిల తరఫున శ్రీఅడవి రామారావు బెయిలు దరఖాస్తును దాఖలుచేశారు.

1-6-1960 నాటి ప్రాసిక్యూషన్ కథనం ప్రకారము ప్రాగాటూల్స్ కార్పొరేషన్ దగ్గరలోగల గాంధీనగర్ వద్ద బండ్లకుపయోగించే కర్రలచే ముద్దాయిలు పనినుండి ఇంటికి తిరిగివెళ్లే దానును తీవ్రముగా గాయపరిచారనీ, ఎంప్లాయిస్ యూనియన్‌లో ఒకానొక కార్యదీక్షగలసభ్యుడనీ, దెబ్బలు తిన్నరోజుననే కె. ఇ. యం. హాస్పిటలులో మరణించాడనీ తెలియవచ్చింది.

అసలు హత్యకుగల ముఖ్యాతిముఖ్యమైన కారణం వర్కర్లమధ్యగల ఘర్షణాతత్వాలని తేలింది.

భారత దేశానికి అమెరికా ఋణం

మరో రు. 11.9 కోట్ల మంజూరి

బొంబాయి, అక్టో 21

ప్రైవేట్, పబ్లిక్ రంగాలకు అవసరమైన ఉక్కు పరికరాలను దిగుమతి చేసుకొనుటకు వీలుగా భారత ప్రభుత్వానికి రు. 11.9 కోట్ల అదనపు అభివృద్ధి నిధి ఋణాన్ని అమెరికా ప్రభుత్వం మంజూరు చేసినట్టు నిన్న ప్రకటించినది.

ప్రైవేట్ పారిశ్రామిక రంగాలకు అవసరమైన ప్రధాన పరికరాలను కొనుటకై అభివృద్ధి ఋణనిధి మొన్న భారత దేశానికి ఈ ఋణాన్ని మంజూరు చేసినది. ఈ నిధినుండి గైకొనబడిన ఋణాలన్ని రూపాయలలో తిరిగి యివ్వబడును.

అమెరికా ప్రభుత్వం అభివృద్ధి ఋణనిధి క్రింద భారత ప్రభుత్వానికి యింతవరకు రు. 200 కోట్లనిచ్చినది.

ఏకాగ్రత, ఆత్మశక్తి అలవర్చుకొనుట ముఖ్యం

శ్రీ పి.వి.జి. రాజు ఉద్బోధ

హైద్రాబాద్, అక్టో 21

ఏకాగ్రత, ఆత్మశక్తిని అలవర్చుకొనుట చాలా అవసరమని మొన్న దీపావళి సందర్భంగా భారత సేవాశ్రమ సంఘ సాంస్కృతిక సమావేశానికి అధ్యక్షతవహిస్తూ రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు చెప్పారు. మత సంబంధంగా అధిక్యం సంపాదించుటకు ఆచార మొకటే ముఖ్యాధారముకాదనియు, సద్గుణములను, సశీలమును అలవర్చుకొనిగూడ అట్టిది సాధించవచ్చుననీ, యథార్థ విజ్ఞానార్జన యుండాలనీ శ్రీ రాజుగారు తెలిపారు.

యువతి అపహరణ నేరానికి 6 మాసాల కఠిన శిక్ష

హైద్రాబాదు, అక్టో 21

ఆఫీసు నుండి యింటికి వెళ్ళుతున్న ఒక స్త్రీని మోసగించి లేవనెత్తుకు పోయాడనే నేరంపై హైద్రాబాదు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీ సి. గురుమూర్తి గత సోమవారం కె. వెంకటస్వామి అను వాతనికి 6 మాసాల కఠిన శిక్ష విధించారు, సికింద్రాబాదు సిటీ మేజిస్ట్రేట్ వి. లక్ష్మణ్ రెడ్డి కేస్‌ను సెషన్‌కు మార్చియుండిరి.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ఏప్రిల్ 27న సికింద్రాబాదు టెలిఫోన్ ఎక్స్ఛేంజిలో టెలిఫోన్ ఆపరేటర్‌గా పనిచేయుచున్న ఒక స్త్రీని దారిలో కలిసి వెంకటస్వామి అనునతడు ఆమె తమ్ముడు ఆ సాయంత్రమే ప్రమాదమునకు గురి అయినట్లుచెప్పి అతన్ని చూచుటకు తన వెంటరమ్మని ఒక టాక్సీలో కూర్చోబెట్టుకుని ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణయందలి ఒక ఏకాంత స్థలమునకు తీసుకవెళ్ళి బలాత్కరించ యత్నించగా ఆమె ప్రమాదమును గ్రహించి కేకలు వేయుచు కదలుచున్న కారునుండి బయటికి దూకి కొందరు గ్రామస్థుల సహాయం పొంది పోలీస్ వారికి ఈ విషయాన్ని తెలియజేసింది. ఈ కేసులో సంబంధం కలిగియున్న రెండవ ముద్దాయి టాక్సీ డ్రైవర్ మహమ్మదు మూసా విచారణకు ముందే మరణించాడు.

పొగాకు ఎగుమతుల సంఘము

విదేశాలలో ప్రతినిధుల పర్యటన

గుంటూరు, అక్టోబర్ 21

ఇటీవల మద్రాసులో జరిగిన పొగాకు ఎగుమతుల అభివృద్ధి సాధన సంఘ సమావేశంలో చేసిన నిర్ణయం ప్రకారం విదేశాల మార్కెట్ ధోరణులను పరిశీలించేందుకు ఇక్కడి నిల్వ పొగాకు విడుదలచేసే అవకాశాలను పరిశీలించేందుకు విదేశాలలో పర్యటించే నిమిత్తము తొమ్మిదిమంది సభ్యులుగల ఒక గుంటూరు జిల్లాప్రతినిధివర్గం నవంబరు 15 తేదీనబొంబాయి నుండి బయలు దేరుతుంది.

చీఫ్ అగ్రికల్చరల్ మార్కెట్ ఇన్‌స్పెక్టరు శ్రీఆర్. వి. ఎస్. రావు, పొగాకు ఎగుమతుల అభివృద్ధి సాధన సంఘం అధ్యక్షులు శ్రీ కె. రంగస్వామి పొగాకు ఉత్పత్తిదారుల తరఫున జిల్లా పరిషత్ అధ్యక్షుడు, ఎం.ఎల్.ఏ అయిన శ్రీ ఎం. నాగేశ్వరరావు మరి ఆర్గురు వ్యాపారుల తరఫున మొత్తం ఈ తొమ్మిదిమంది ప్రతినిధివర్గసభ్యులు శ్రీ ఆర్. వి. ఎస్. రావు ఈ వర్గానికి కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

ఈ వర్గం ముందుగా మాస్కో వెళ్ళి అక్కడినుండి యూరోపియన్ దేశాలలో పర్యటించి తిరిగివస్తూ ఈ వర్గం సౌహార్ద ప్రతినిధివర్గంగా లండన్‌కు వెళ్ళుతారు. ఈ వర్గం ప్రేగ్, ఫ్రాంక్‌ఫోర్టు, బ్రస్సెల్సు, బెల్‌గ్రేడ్, రోమ్, వియన్నా, కెయిరోలలో కూడ పర్యటించవచ్చు.

ఈపర్యటనకు 50 వేల రూపాయలు ఖర్చవుతాయని అంచనా వేస్తున్నారు.

భారత కమ్యూనిస్టుల దేశద్రోహ చర్యలు

జలంధర్, అక్టోబర్ 21

భారత భూభాగాలను చైనాలో చూపుతున్న దేశపటాలుగల "సాధారణ చైనాభూగోళ"మన్న ఒక నిషిద్ధ గ్రంథాన్ని అమ్ముచున్నందులకు "పంజాబ్ కిశాన్‌గర్" మేనేజర్‌ను అసిస్టెంటు మేనేజర్‌ను మొన్న పోలీసులు అరెస్టుచేశారు. ఈపుస్తకవిక్రయశాల కమ్యూనిస్టులచే నిర్వహింపబడుతున్నది.

తరువాత వారు జామీనుపై మెజిస్ట్రేట్ చే విడుపబడినారు.

గానుగలపై కొనుగోలు పన్నురద్దు

హైద్రాబాదు, అక్టో 21

గానుగలపైన కొనుగోలుపన్నును మినహాయించినందులకు ఆంధ్రప్రదేశ్ తేలి సహకారసంఘ కార్యవర్గంవారు ఒక సమావేశంలో ప్రభుత్వానికి తమ కృతజ్ఞతలను తెలుపుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

తెలంగాణా ప్రాంతంలో ఉన్న 12 వందల గానుగలవారిపై నూనెతీయుటకై నువ్వులు కొన్నందులకు ప్రభుత్వమువారు రూపాయికి 2 నయాపైసల చొప్పున కొనుగోలుపన్ను విధిస్తుండిరి. అది యిప్పుడు రద్దుచేయబడినది.

తెలంగాణా ప్రాంత తేలి సంఘ సమాఖ్య కార్యదర్శి శ్రీ బాబూ ప్రసాదు నాయకత్వంలో ఒకప్రతినిధి వర్గం తొలుత ప్రభుత్వాన్ని కలుసుకొని యుండెను.

ప్రభుత్వ ప్రతినిధులతోనూ, తేలి సంఘ సమాఖ్య ప్రతినిధులతోనూ కూడిన కమిటి అధీనములో నూనె గింజలకొని నిలువ చేసే అవసరాన్ని ప్రభుత్వదృష్టికి తెచ్చుటకు రాయబారం వెళ్ళుటకు కూడ కార్యవర్గం నిశ్చయించినది.

మెసర్స్ కల్వసూర్యనారాయణ

మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు

ఫోన్ నెం 4412

హైదరాబాద్, అక్టోబర్ 21

(క్వింటల్ ధరలు)

	రు.	న.	రు.	0.
నానకరాంలు	57-21	62	51	
గర్కలు	54 4	56-	25	
పాలకుర్కులు	57-21	61-	51	
24 నంబర్లు	64 95	66-95		
బంగారుతీగెలు	60.75	66-15		
గుజ్జలు	61-65	64-35		
గొట్టెమియ్యం	50-95	53-55		
కుసుమమియ్యం	58-95	60-75		
దొడ్డు మిస్యం	55-95	57-95		
సెంబర్లు కొ॥	57-21	59-95		
సాంబర్లు పా॥				
కొత్తసాంబర్లు	64-35	74-15		
నూకలు	39-95	49-15		
బన్సీగోధుమలు	57-16	64-80		
ఎర్రగోధుమలు	55-97	56-26		
పరబతి గోధుమలు	66-93	68-77		
కుస్మలు				
కందులుపెద్దవి కొ॥	43-76	46-68		
కందులు చిన్నవి కొ॥	40-19	42-87		
మినుములు	40 44	46-89		
సెనగలుకొ॥	43-76	46-00		
బెల్లం	37-51	59 58		
పెసళ్ళు పా॥				
తెల్లజొన్నలు	47-51			
పచ్చ జొన్నలు				
చపిటి జొన్నలు	410-0005-15			
మిరపకాయలు	111-00 211			
పసుపు	111-51			
ఉల్లిగడ్డ కొ॥	18.00 22-00			
చింతపండు కొ॥	75-25	88-25		
నల్లవులవలు	40-20 41-50			
తెల్లనువ్వులు	129-00 131-00			
సద్దలు				
పెద్ద కందిపప్పు	66-9	69-66		
చిన్న కందిపప్పు	58- 5	60-75		
సెనగపప్పు	51- 9	56-23		
పెసరపప్పు	59-84	56-25		
మిరుప పప్పు	63-41	64-30		
ఆముదాలు	65-10	65-10		
లంకపప్పు	42-97	42-87		
ఇలాతికాయ చి॥	75-00	85-00		
యెఱ్ఱనువ్వులు				
అల్లం	50-00	50-50		
యెల్లిగడ్డ	53-58	35-72		
వల్కునూ సి	20-21			
ధనియాలు	117-55			
పత్తిగింజలు	38-20	38-50		

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజారు, ఫోన్ నెం. 4891

హైద్రాబాద్, అక్టోబర్ 21

బంగారం	183-12-0
అశోక్ ఛిప్	184-0-0
సవరన్	87-0-0
వెండి 100 తు॥	220-0-0
చిల్లర	2-4-0

ప్రకటన

నామాల్కిగ్ శ్రీ వెన్నం వెంకటయ్య వల్లు కిష్టయ్య మరియు కుడుముల పెదనర్సయ్య వల్లు వెంకయ్యగారలు శ్రీ సేరి జగన్ నాయకులు వల్లు లింగయ్యగారి స్వంత ఇల్లు నెం. 5-1-913 గౌలిగూడ బాలాజీమందిరం సమీపాన గలది కొనుటకు బైనామా చేసికొన్నారు- సదరు ఇంటిపైన ఎవరికైన, వారసత్వపు హక్కు ఉన్న ఇది ప్రకటించిన 8 దినములలోపల నా కార్యాలయమునకు వచ్చి తమ కాగిత పత్రములు చూపించి తమకుగల హక్కులను నిరూపించగలరు. గడవుదాటినట్లు బాకీలితా రిజిష్ట్రీ చేయించుకొనబడును. తర్వాత ఎవరి ఏలాటి ఆక్షేపణ చెల్లదు.

బి. జి. పరోపకారి

అడ్వొకేటు.

వామన్ నాయక్ బిల్డింగ్, గౌలిగూడ, హైదరాబాద్.

4 వ సంయుక్త వారము

మాంగల్యం

రాజశ్రీ రిలీజ్

తా॥ కాంతారావు, దేవిక, రామకృష్ణ, రాజనాల, రాజశ్రీ.

కమల్

హైద్రాబాదు.

అలంకార్

సికింద్రాబాదు.

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.

మార్కండేయ - వరంగల్.

పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాదు.

(Nima) —రాజశ్రీ విడుదల.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండర్ నోటీసు

నీలువేయబడిన టెండర్లు రిజిష్టర్డు అయిన కంట్రాక్టర్లు గాని లేక పెద్ద కంపెనీల నుండి దిగువనుదహరించిన పనులకొరకు తీసుకొనబడును.

వ నెం.	పని పేరు	కంట్రాక్టు సొమ్ము	కంట్రాక్టు పద్ధతి	టెండర్ డబ్బు	ధరావతు ఖరీదు	ఫారముల వూర్తి చేయు కాలము
						పని
వరంగల్ జిల్లా పర్కాల తాలూకా వలి వాగు ప్రాజెక్టు (మట్టిడ్యామ్) మొదటి భాగము చైను 25 వరకు నిర్మించుట.		1,00,000/-	లం॥సం॥ 2500/-	రు. 10-20	రు. రు. న. పై. 12	మాసములు

1. టెండర్లు తి॥ 10-11-1960 మధ్యాహ్నము గం॥ 3-00 వరకు తీసుకోబడి అదేదినము గం॥ 3-30 తెరువబడును.
2. టెండర్లు దస్తావిజుఫారము వగైరాలు తి. 1-11-60 నుండి 9-11-1960 వరకు ఆఫీసు పనిచేయు కాలములో (సెలవుదినముల మినహా) పొందవచ్చును. టెండరుఫారము ఖరీదు, ప్రైజరిగాని బ్యాంకు చలాను ద్వారా గాని దాఖలుచేయవలెను.
3. ఇన్‌కమ్‌టాక్సు సేలుటాక్సు సర్టిఫికెట్లు పొందిన కంట్రాక్టర్లు మరియు కంపెనీలే టెండరు దాఖలుచేయవచ్చును.
4. యం. డి. యస్. యస్. మరియు ఇండియన్ స్టాండర్డుకోడు ఆఫ్ ప్రాక్టీసు ననుసరించి పని పూర్తిచేయవలయును.
5. టెండర్ దాఖల్‌చేయు ఫర్మ్‌లు తాము పూర్తిచేసిన పనుల లిస్టు దాఖలుచేయవలయును.

సం॥ పి. చందర్ రావు,

సూపరింటెండింగ్ ఇంజనియర్

పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిల్, హనంకొండ.



రావోయి చిన్నోడ...

రావోయి సిగ్గేల

రూ 10 లు ఏ బ్యాంకులో అదా చేదామా అని భయమెందుకు? విన్నయమెందుకు నీకు. నమ్ము ఐ.ఒ.బి. లో నీవే గౌరవమైన కాతాదారుడవు. స్నేహభావంతో సహకార సేవ చేయుటయే మా ధర్మము. నీ మొత్తమెంత కొంచెమైనా సరే మా కది చిన్నదికాదు.

ది ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్

సెంట్రల్ ఆఫీస్, మద్రాసు

యమ్. సిటి. ముత్తయ్య, చెయిర్‌మెన్ — సి. ఏ. దొరైకన్ను, జనరల్ మేనేజర్

8 వ సంయుక్త వారము

పి. వి. వి. యస్. యం. వారి

భట్టి విక్రమార్క

(తెలుగు)

తా॥ యన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, కాంతారావు, రేలంగి, బాలకృష్ణ, అంజలి, గిరిజ, సంధ్య, కుచలకుమారి, రీటా.

దీపక్ మహల్ — హైద్రాబాద్.

అజంతా — సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

రాజరాజేశ్వరి-వరంగల్ శ్రీప్రభాత్-నిజామాబాద్.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Nima) —అమర్ పిక్చర్స్ విడుదల.

నేడే చూడండి! నేడే చూడండి!

మనోహర నృత్య, సంగీతములతో నిండిన మధుర జానపద చిత్రము.

మహేశ్వరి ప్రొడక్షన్స్ వారి

రవళాసుందరి

కృష్ణకుమారి, గిరిజ, కాంతారావు, రామకృష్ణ, బాలకృష్ణ, రాజసులోచన.

రాజేశ్వర్ - సికింద్రాబాదు

ఈ రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥ శ్రీఫిల్మ్స్ రిలీజ్.

10 వ సంయుక్త వారము,

దీపావళి పండుగను ఆనందముగా గడిపికొని, నేడు వచ్చి యీ నుపాత్తర పౌరాణిక చిత్రమును చూడండి!

అశ్వరాజ్ వారి

*** దీపావళి ***

(నరకాసుర కథ)

తా॥ ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, సావిత్రి, గుమ్మడి, కాంతారావు, రమణారెడ్డి, కృష్ణకుమారి, ఎస్. వరలక్ష్మి.

సాగర్ — హైద్రాబాదు. **చిత్రా** — సికింద్రాబాదు. **లక్ష్మి** — వరంగల్

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

(Nima) హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్. —పూర్ణా విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

ఎన్నడూ కని వినీ ఎరుగని అసమాన గాథా చిత్రము

శ్రీ విశ్వభారతీ ఫిల్మ్స్: **"బర్సాత్ కిరాత్"**

తా॥: మధుబాల, భారత్‌భూషణ్, శ్యామ్, చంద్రశేఖర్, కె. ఎన్. సింగ్, మీర్జా ముషర్ఫ్.

దర్శకత్వం: సి. ఎల్. నరసింహి. సంగీతం: రోషన్.

అశోక్ & జమ్ ఖిద్ — హైద్రాబాదు.

మనోహర్ - సికింద్రాబాదు.

నేడు, రేపు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(Trupix) విజయా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

త్రివేంద్రంకార్పొరేషన్ ఎన్నికలు

పి. ఎస్. పి. కి అధిక స్థానాలు

త్రివేంద్రం, అక్టో 21

ఈనెల 18వతేదీన జరిగిన త్రివేంద్రం కార్పొరేషను ఎన్నికలలో కాంగ్రెసు, పి- ఎస్. పి, ముస్లింలీగ్ ఐక్యముగా పోటీచేసి 40 స్థానాలలో 28 స్థానాలు గెలుచుకున్నవి. నూతన కార్పొరేషన్ నవంబర్ 1వ తేదీనుండి అమలులోకి వస్తుంది. మేయర్ ఎన్నిక నవంబర్ మొదటివారములో జరుగగలదు. నూతన కార్పొరేషన్‌లో పార్టీల బలాబలములిట్లున్నవి: పి.ఎస్.పి. 18, కాంగ్రెసు 8, ముస్లింలీగ్ 2, ఆర్. యస్- పి. 4, కమ్యూనిస్టు 3, స్వతంత్రులు 5, స్వతంత్రులుగా నెగ్గిన ఆయిదుగురిలో ముగ్గురిని కమ్యూనిస్టులు బలపరిచారు. కమ్యూనిస్టు పార్టీ, ఆర్. ఎస్. పి. తో ఎన్నికల ఒప్పందంలోకి దిగి పోటీచేసి యుండెను.

గత కౌన్సిల్‌లో పి. ఎస్. పి. 12, కాంగ్రెసు 5, కమ్యూనిస్టు 7, ఆర్. ఎస్. పి. 4 స్థానాలను కలిగి యుండెను. మిగత 12స్థానాలలో 9 గురు స్వతంత్రులు,3 ఖాళీగాయుండెను.

ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెలియచేయున దేమనగా నాక్లయింట్ శ్రీ నరసింలు, తండ్రి, విఠోబాగారు, చాదర్‌ఘాట్ బ్రిడ్జి వద్ద, ఇసామియా బజారులో గల ఇంటినెం. 3-1-395 (స్ట్రీట్ ఆఫన్) దానిలోగల భూమి అంతయు (1) శ్రీమతి ఇరానిమే జారాపూరి (2) డాక్టర్ మిస్. పిరిన్ పలోన్‌జి (3) శ్రీ రుస్తుమ్‌షా. (4) డాక్టర్ శ్రీ మతి దోసీబాయ్ మైరాలి (5) మిస్. పారిన్ పలోన్‌జి జారాపూరి గారలనుండి, డొమినియన్ అక్షనీర్ల ద్వారా కొనుచున్నాడు. అమ్మకపు అగ్రిమెంటు పూర్తి చేసుకొని మొత్తములో 4 వ వంతు అడ్వాన్సు చెల్లించనైనది. కావున ఎవరికైనా లేక ఏ సంస్థకైన పైయింటిమీద ఏవిధమైన హక్కులు అభ్యంతరములు వుండ దెయెడల అట్టివారు తమ వద్దగల లిఖిత పూర్వకమైన కాగితములతో వారము రోజుల లోపు దిగువ అడ్రసుకు వచ్చి సంప్రదించగలరు. గడువుదాటిన వెంటనే అమ్మకపు రిజిష్టరీ పూర్తి చేయించుకోబడును. తరువాత ఎట్టి అభ్యంతరములు చెల్లనేరవు.

(సం) బి-సి-జైన్, అడ్వకేట్
ఇసామియాబజార్,
హైద్రాబాద్.
20-10-1960

కావలెను

తోటకు నీరు పెట్టుట, కాంపౌండునూడ్చి శుభ్రముచేయుట మరియు ఇతర పనుల నిర్వహించుటకు శరీరదార్ఢ్యము గలిగి అనుభవము పొందిన మజ్దూర్లు లేక బోయీలు కావలెను. వ్యక్తులు స్వయముగా సా॥ 8-30 అండ్ 4-0 గం॥ మధ్యన దిగువ అడ్రసుకు వచ్చి సంప్రదించవలెను.

సాబా & కంపెనీ
171 చావల్ రోడ్,
ప్లాస్లిగరల్స్ హైస్కూలు ఎదుట,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్‌కు సమీపమునగలదు,
హైద్రాబాద్-1.

డాలర్ విలువ తగ్గబోదు

అమెరికా ఆర్థిక శాఖవారి ప్రకటన

వాషింగ్టన్, అక్టో 21

బంగారాన్ని కొనుటగాని అమ్ముట గాని ప్రస్తుతంఉన్న రేటుకే (1ఔన్సుకు 35 డాలర్లు) జరుగగలదని అమెరికా ఆర్థికశాఖ తెలుపుతున్నది. "డాలర్ ప్రస్తుత విలువను కాపాడుట మారృక సంకల్ప"మని వారు యిచట విడుదల చేసిన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

వచ్చేనెలలో ఎన్నిక కానున్న నూతన అధ్యక్షుడు ధరలను పెంచగలడు. లేదా డాలర్ విలువ తగ్గించగలడన్న ఊహావలనలంతన్, ప్యారిస్ మార్కెట్లలో బంగారం ధర పెరిగిపోవుటపైన ఆర్థికశాఖవారు ఈ సమాధానమిచ్చారు.

బంగారంధర 1934 నుండి స్థిరంగా వున్నది- ఈ మధ్య దీనిధరను పెంచాలని దక్షిణాఫ్రికా చేసిన ప్రయత్నం విఫలమైనది. ఈ రోజు లండన్‌లో బంగారం ధర ఔన్సుకు 41 డాలర్ల వరకు పెరిగి తుదకు 37 నుండి 39 డాలర్లవరకు నిలచినది.

భారత-యుగోస్లేవియా వ్యాపార ఒప్పంద చర్చలు

బెల్‌గ్రేడ్, అక్టో 21

భారత-యుగోస్లేవియా దేశాలు 1961 లో పరస్పరం జరుపుకోవలసిన వాణిజ్యం గురించి యిచట చర్చలు ప్రారంభించారు. భారత ప్రతినిధివర్గానికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమలమంత్రి శ్రీ టి. ఆర్. ఎఫ్. కిల్మాని నాయకత్వం వహించగా యుగోస్లేవియా ప్రతినిధి వర్గానికి విదేశ వాణిజ్య ప్రభుత్వ సంఘ ఉపాధ్యక్షుడు విడోకూర్నిక్ నాయకత్వం వహించాడు.

క్రమబద్ధమైన దీర్ఘకాలిన పరస్పర వాణిజ్యంవల్ల ఉత్పన్నమయ్యే వివిధ సమస్యలను వారు పరిశీలించగలరు

మునిసిపల్ కార్పొరేషన్ ఇండ్ల కిరాయిదారుల ఇబ్బందులు

సికింద్రాబాద్, అక్టో 21

సికింద్రాబాదు రాంగోపాల్ పేట యందుగలమునిసిపల్ బ్లాకులనుఅందులో నివసించుచున్న కిరాయిదారులు హైర్ పర్చేజి పద్ధతితో తీసుకొనవలెనని మునిసిపల్ కార్పొరేషన్ వారు ఈమధ్య నోటీసు లిచ్చినందున ఈనెల 16 వ తేదీన అన్ని తరగతుల బ్లాకుల కిరాయిదారులు రాంగోపాలు పేట ప్రజాసేవాసంఘము ఆధ్వర్యమున సమావేశమై బ్లాకు లన్నింటికి రిపేరుఖర్చు చాలా ఉన్నది, వర్షము వలన కురవడంగాక గోడలుపగులుడు చూపించియున్నవి. ఇన్ని సంవత్సరాలనుండి కిరాయకట్టుచున్నది లెక్కలోనికి తీసుకొనకుండా పైగా కట్టిన నాడు నిర్ణయించిన ధరకంటె ఎక్కువ రేటు నిర్ణయించినదేకాక వడ్డీ కూడ వేయబడిన విషయం వివరంగాచర్చించి వీటన్నింటిని ప్రభుత్వ దృష్టికి తెస్తూ కిరాయదారుల అవస్థలను తొలిగించుటకు ప్రయత్నించుటకై డా॥ డి. హనుమంతరావు సమావేశకర్తగా ఒక ఉపసంఘమును నియమించుచు తీర్మానించారు. ఉపసంఘము ప్రజా సేవా సంఘముఆధ్వర్యమున పనిచేయగలదు ఈప్రయత్నమునకు వలయునిధిపోగు చేసి శ్రీ ఆకుల రామయ్య పంతులు స్వాధీనమందుంచబడును.

న్యూయార్కు ప్రత్తి

	న్యూయార్కు	అక్టోబర్	21
ప్రారంభము		31	52
ముగింపు		31	58

టెండరు ప్రకటన

దిగువ సుచాహరించిన పనికి 27-10-1960 సా॥ 3-0 గం॥ లోపు దిగువవారికి అందునట్లు రిజిష్టర్డు కంట్రాక్టర్ల నుండి సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజు సా॥ 4-0 గం॥ తెరువబడును.

క్రమ సంఖ్య	పనిపేరు	అంచనా మొత్తము	టెండరు ఫారము వెల	కాంట్రాక్టర్ యొక్క ఆర్థిక స్థితిని మరియు అనుభవమును బట్టి కాంట్రాక్టు విలువ	టెండరు మొత్తము	టెండరు అమ్మకపు తేదీలు	టెండరు తెరువు తేదీ	టెండరు మొత్తము	డిపాజిట్
1	2	3		4		5			6
1.	అమ్మకపు పనులకు లేబరేటరిని కొత్తదిగా చేయుట. గుర్తించిన తేదీనుండి 2 మాసములో పని పూర్తికావలెను.	రు. 3,5000/-		రు. 98/-		1960 అక్టోబర్ 24 నుండి 26 వరకు			ప్రతి సెట్టు రు. 3/-

(మహమ్మద్ హుస్సేన్‌ఖాన్)
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
డ్రైనేజ్ డివిజన్, హైద్రాబాద్
మున్సిపల్ కార్పొరేషన్.

శ్రీశైలంప్రాజక్టుసమస్య

(మ. వి.)

ఆళ్ళగడ్డ, అక్టోబర్ 21

"ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు రాజకీయ వాతావరణాన్ని గురించి తాలూకాస్థాయిలో కాంగ్రెసుకార్యకర్తలు విమర్శనలు చేయరాదని" ఆళ్ళగడ్డ తాలూకా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. వి. శేషాద్రి ఇక్కడ తన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

"కాంగ్రెసు సభ్యులలో తమలో తాము వ్యక్తిగత విమర్శనలు చేసుకోవడమువల్ల ప్రతిపక్ష పార్టీలు వీలును కలుగజేసుకొని మనలో మనకు తగాదాలు కల్పిస్తున్నవి. మరియు మన ప్రణాళిక పథకాలను భగ్నం చేయాలని పునాదులను ఇప్పటినుంచే వేస్తున్నారు. కాబట్టి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మన నాయకులకు అభిప్రాయ భేదాలు వచ్చాయని, కాంగ్రెసు కార్యకర్తలు వ్యక్తిగతముగా విమర్శించుకోవడము శోచనీయము. పులినిచూచి నక్క వాత పెట్టుకొన్నట్లుగా వుంటుంది. కాంగ్రెసు కార్యకర్తలందరూ మన ప్రభుత్వము తలపెట్టిన కార్యక్రమాలకు సంపూర్ణసహకారమిచ్చి, సామాన్య ప్రజలకు ప్రభుత్వము చేస్తున్న కృషిని తెలుపాలి.

తర్వాత శ్రీశైలం ప్రాజక్టును గురించి ఇలా ప్రకటించారు.

"ఆంధ్ర రాజకీయములో ప్రాంతీయాభిమానాలు; కులాభిమానాలు కలుగుతున్నాయని, దానివల్ల శ్రీశైలం ప్రాజక్టు ఇప్పుడే రాదని ప్రతిపక్ష పార్టీలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయి. శ్రీశైలం ప్రాజక్టు తప్పక నిర్మిస్తారు. ప్రస్తుత ప్రభుత్వము తీవ్రకృషి చేస్తున్నది. ప్రజావసరాలు, గ్రామావసరాలు, ప్రాజక్టు నిర్మాతల విషయములో ఆంధ్ర రాజకీయంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు. తప్పక శ్రీశైలం ప్రాజక్టు నిర్మిస్తారు. ఈ అసత్య ప్రచారాలను నమ్మవద్దు."

చేనేతవిద్యార్థి వసతిగృహము

కరీంనగరం, అక్టోబర్ 21

చేనేత విద్యార్థి వసతి గృహము యొక్కదినదినాభివృద్ధిప్రగతినిగూర్చి శ్రీ యం. వెంటప్ప అధ్యక్షులు జిల్లా చేనేత కాంగ్రెస్, కమిటీ, కరీంనగరం వారు ఇలా తెలుపుచున్నారు:-

కరీంనగరంలో చేనేత విద్యార్థి వసతి గృహము తేది 20/9/59 న ప్రారంభించి, మొదటి సంవత్సరము పది మంది విద్యార్థులకు భోజన వసతులు, సౌకర్యములు కల్పించటముఅయినవి. గత సంవత్సరము రూ. 2,572 – 24 వరకు చందా రూపకముగా ప్రోగుఅయి ఖర్చు రూ. 2,395–78 కాగలిగినవి. (వీటి జమా ఖర్చుల లెక్కలు తేది 15/8/1960 గల నేత పత్రికలో ప్రకటించబడినది).

1960 – 61 సంవత్సరము కొరకై కార్యవర్గమువారు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ కుటీర లఘుపరిశ్రమల ఆఫీసరీ మాత్యులు తేది 18/8/60 కరీంనగరం వచ్చిన సందర్భమున, కరీంనగరం జిల్లాలో ప్రా॥ చే॥ స॥ సంఘముల ప్రతినిధులు నిర్ణయించిన ప్రకారము (20) మంది, విద్యార్థులకు భోజన వసతుల సౌకర్యములు కల్పించుటకై నిర్ణయములు గైకొనిన ప్రకారం ఆచరణయందు ఉంచబడినది కాని హాస్టలుకు చందాలుయిచ్చుటకై ఏకాంతమాత్రిమే ఉత్సాహముచూపబడుచున్నది. కొందరు సహాయము చేసినంతమాత్రితాన హాస్టలుకు సరిపోవుడబ్బు రాజాలదు. కనుక మొత్తము ప్రాథమిక సంఘములలో పనిచేయు కార్యకర్తలు, కార్యవర్గ సభ్యులు మరియు పారిశ్రామికులకు అయినంత వరకు లోగా నిర్ణయము జరిగినట్లుగా చందాలు ఆయా వారలకు సంబంధించిన ప్రాథమిక సంఘముల ద్వారా జమ కావించుచు తద్వారా వెనువెంటనే చేనేతహాస్టలుకు డబ్బుఅందునట్లు శ్రద్ధ చూపగలరని మనవి చేయుచున్నాను.

గీత పారిశ్రామిక సంఘము

భువనగిరి, అక్టో 21

తేది 16-10-60 నాడు 3 గంటలకు తాలూకా గీత పారిశ్రామిక సంఘ సమావేశము శ్రీ నరహరిగౌడ్ అధ్యక్షతన జరిగి యీ దిగువ సభ్యులను ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి:

డి. పాపయ్య అధ్యక్షుడు, ఆర్. నారాయణ ఉపాధ్యక్షుడు, బి. చిన్న రాజయ్య కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు : కురిమిండ్ల యాదగిరి, దూపటి నర్సింహ, రావుల మైసయ్య, మత్స హనుమంతు, గణగాని రాజయ్య, రంగుల సాయులు, లోడి యాదగిరి, మచ్చ మైసయ్య, బూడిద ముత్తయ్య.

చాగల మర్రిలో టెలిఫోన్ సౌకర్యాలు

కర్నూలు, అక్టో 21

చాగలమర్రిలో టెలిఫోన్ సౌకర్యాలు త్వరలో కలుగజేసేందుకు తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నట్లు హైద్రాబాదు నుండి పోస్టు మాస్టరు జనరల్ (ఆంధ్ర సర్కిలు) చాగలమర్రి పంచాయతీబోర్డుకు తెలిపినారు.

ఢిల్లీకిసమీపాన ఓఖ్లా పారిశ్రామిక వాడలో ఒక ఫ్యాక్టరీలో విద్యుత్మోటారులు అర్మేచరు చుట్టుతున్న పనివారిని యీచిత్రములో చూడవచ్చు.



ఈనెల 1 వ తేదీ నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలలో మెట్రిక్ తూకాలు అమలులోనికి వచ్చాయి. పోత ఇనుముతోను ఉక్కుతోను తయారుచేసిన, షడ్భుజాకారంగల వేర్వేరు తూకపురాళ్లు 50 కిలో గ్రాములనుంచి 100 గ్రాముల వరకు బరువుగలవి చిత్రంలో చూడవచ్చును. 20 కిలోగ్రాములు 1 గ్రాము మధ్యఉండే రాళ్లు. పిడి లేదా గుబ్బతో ఉన్నవి సాధారణ వ్యాపారస్థుల నిమిత్తం ఉద్దేశించబడ్డాయి. వర్తుల స్తంభాకారంగలిగి తిన్నని అంచుగల తూనికరాళ్ళు స్వర్ణకారులకోసం ఉద్దేశించబడినవి. చదునై వర్తుల స్తంభాకారం కలిగి అడుగువైపునకు కోను తేలిన తూనిక రాళ్ళు ఇనుము. ఉక్కుతూకపు రాళ్ళతోకలిపి వాడుకోడంకోసం ఉద్దేశించినవి. రేకుతో తయారుచేసిన తూనికలను చిన్నపెట్టెలో ఫోటోముందుభాగంలో చూడవచ్చును.

రామన్నపేట తాలూకా గ్రామాధికారుల సంఘము

నల్లగొండ, అక్టో21

తేది 15 అక్టోబరు ఆదివారము పగలు 2 గంటలకు దేవలమ్మ నాగవరం తాలూకా రామన్నపేట, జిల్లా నల్లగొండ గ్రామంలో తాలూకా గ్రామాధికారుల మచ్చూరి, నీరుడీల సర్వసభ్య సమావేశము శ్రీ పి. లక్ష్మీ నరసింహారావు గ్రామాధికారుల సంఘ ప్రధాన కార్యదర్శిగారి అధ్యక్షతలో జరిగెను. ప్రధాన కార్యదర్శిగారు సంఘం సాధించిన విజయములు ప్రభుత్వము చేసిన సహకారము అనగా మచ్చూరి, నీరుడీలకు టి. ఎ. డి. ఎ. పెట్టిచాకిరి బందు, రుక్సన్, విద్యా వైద్య సౌకర్యములు, బకాయ వేతనాలు యిచ్చునది, పూర్వపద్ధతిమాన్పి వేతనాలు ప్రతినెలకు మనియార్డరు ద్వారా పంపడము మొదలగు విషయములను తెలిపిరి. ఇప్పటి కాలమాన పరిస్థితులు ననుసరించి ప్రతివారు సంఘీభావము కలిగి, సంఘాభివృద్ధిచేసికొని గ్రామోద్ధరణకు పూనుకొనవలయునని, ప్రభుత్వమునుండి ప్రజలకుయివ్వబడు సౌకర్యములు వారికి అందజేయవలయునని తెల్పిరి. తర్వాత శ్రీ బి. రామ్‌రెడ్డిగారు మచ్చూరి, నీరుడీల కష్టనిష్ఠురముల పేర్కొనుచు వారలు సంఘీభావము కలిగి సంఘాభివృద్ధి చేసికొనిన బాగుపడు నవకాశము కలుగునని చెప్పిరి. తాలూకాలో రెండు సంవత్సరముల వేతనాల తక్కిలాఅనగా ప్రతినెల రూ.3చొప్పున రావలయునని తెల్పిన అందుకు ప్రధాన కార్యదర్శిగారు కృషి చేసి తప్పక యిప్పించుటకు ప్రయత్నం చేయగలరనిహామీయిచ్చిరి. తిరిగితేది30-10-60 ఆదివారం సర్వసభ్య సమావేశం జరుపుటకు సభికులు కోరగా వారంగీకరించిరి. కావున తేది 30-10-60 నాడు దేవలమ్మ నాగవరములో తాలూకా గ్రామాధికారుల సమావేశము జరుగును. కావున అందరు సమావేశంలో పాల్గొనుటకు కోరనైనది.

బీడి కార్మిక సంఘం సమోదు

మెట్టుపల్లి, అక్టో 21

తెలంగాణా బీడి అండ్ జర్దా ఫ్యాక్టరీ కార్మికుల సంఘమునకు బీడి కార్మిక సంఘము మెట్టుపల్లిలో సమోదు చేయనైనది.

అధ్యక్షు. కార్యదర్శులు, కార్యనిర్వాహక సభ్యులను కార్మికులు ఏకగ్రీవంగా శ్రీ అడెవు రాజన్న, శ్రీ కె. గంగాధర్, మరి (9) మందిని ఎన్నుకొనిరి.

కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రమహాసభ

హైద్రాబాద్, అక్టో 21

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ 9వ రాష్ట్ర మహా సభ నవంబరు 10 నుండి 15వరకు అనంతపురంలో జరుగుతుంది. 30 వేల మంది సభ్యులకు చెందిన 450 మంది ప్రతినిధులు హాజరవుతారట.

రాకపోకలు

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య 25వ తేదీ రాత్రి జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి రాయపూర్ ఎ. ఐ. సి. సి. సెషన్‌కు హాజరయ్యేందుకు వెళ్తారు తిరిగి ఆయన నవంబరు 1న హైద్రాబాద్ చేరుతారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి వికారాబాదు పర్యటన కార్యక్రమం రద్దుపరచబడింది. ఈపర్యటన అక్టోబరు 21 నుంచి 23 వరకు జరుగవలసివుంది.

ఉప ముఖ్యమంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి 21వ తేదీ మధ్యాహ్నం కారులో ధర్మసాగరం వెళ్ళారు. ఆయన తిరిగి 24వ తేదీన హైద్రాబాదు వస్తారు.

శ్రీరంగారెడ్డి నవంబరు 6 వ తేదీ ఉదయం బయలుదేరి వికారాబాదు వెడతారు. అచ్చటి నుంచి మేడ్చల్‌కువెళ్ళి నవంబరు 10వ తేదీ ఉదయం హైద్రాబాదుకు తిరిగి వస్తారు. 1960 నవంబరు 11, 12 తేదీలలో హైద్రాబాదు కలెక్టరు కార్యాలయంలో ఉ. 10 గం.ల నుంచి సా. 5 గంటల వరకు ఆయనతూర్పు,పశ్చిమ హైద్రాబాదు, ఇబ్రహీంపట్నము తాలూకాలకు చెందిన వ్యక్తులనుంచి ఫిర్యాదు పిటిషన్లు స్వీకరిస్తారు.

పి.డబ్ల్యు.డి. మంత్రి శ్రీఅల్లూరి సత్యనారాయణరాజు అక్టోబరు 28 న విజయవాడ వెళ్ళి ఆమరునాడే నగరానికి తిరిగివస్తారు.

ఆర్థిక న్యాయశాఖల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి, అక్టోబరు 23వ తేదీ సాయంత్రం నాగార్జునసాగర్ మార్గంగా నర్సారావుపేట వెడతారు. అచ్చటినుంచి గుంటూరు, వేలూరు, సాతులూరు, అనంతవరంలకి వెడతారు. అక్టోబరు 26 వ తేదీ రాత్రి హైద్రాబాదుకు తిరిగివస్తారు. ఆయన తిరిగి అక్టోబరు 27 వ తేదీ రాత్రి బయలుదేరి నాగపూర్ వెళ్ళి అచ్చటి నుంచి ఏ.ఐ.సి.సి సమావేశంలోపాల్గొనడానికి గాను రాయ్‌పూర్ వెడతారు. నవంబరు 2 వ తేదీ ఉదయం హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

సమాచారశాఖ డైరెక్టరు శ్రీ నరేంద్రబూథర్ 22వ తేదీన విజయవాడ మీదుగా గుంటూరు వెళ్తారు, తిరిగి ఆయన 24వ రాజధానికివస్తారు.

ప్రత్తి టెక్స్‌టైల్ పరిశ్రమ ఉత్పత్తి

సెప్టెంబరునెల అంచనాలు

బొంబాయి, అక్టో 21

1960సెప్టెంబర్ లోదేశంలోని ప్రత్తి టెక్స్‌టైల్ మిల్స్ ఉత్పత్తి 145 మిలియన్ పౌన్లనూలని 426 మిలియన్ గజాల వస్త్రమని తాత్కాలికంగా అంచనా వేయబడింది.

సెప్టెంబర్ ఆఖరువరకు కాటన్ టెక్స్‌టైల్ మిల్లులో 3.86 లక్షల బేళ్ళ వస్త్రం నిలువవున్నది. ఇందులో 1.68 లక్షల బేళ్ళు విక్రయం అయినది. 1.80 లక్షల బేళ్ళు అమ్మబడినవి. కొన్నవారు తీసుకొని వెళ్ళనిది.

నాటక పోటీలు

అఖిలభారత యాదవ మహాసభ, హైద్రాబాద్ ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్ రాజధానీ నగరంలో నాటక పోటీలు జరుపటానికినిర్ణయించబడింది. పోటీలకు ఏకాంకికలు, నాటక భాగాలు (అంకాలు) 45 నిముషాలు ఒక గంటకాలం పరిమితంగాఉండేట్టు స్వీకరించబడి పౌరాణిక చారిత్రక నాటక భాగాలకు, ఏకాంకిక సాంఘిక నాటికలకు విడివిడిగా బహుమతులు ఇవ్వబడతాయి. ప్రదర్శన కయ్యే అన్ని ఖర్చులు ఆయాసమితుల వారే భరించి పోటీలలో పాల్గొనవలయును. ఒక సమితివారెన్ని ప్రదర్శనలయినను పోటికివ్వవచ్చును. దరఖాస్తులు అక్టోబరు ఆఖరుతేదీలోపల ప్రతిప్రదర్శనానికి అయిదు రూపాయల చొప్పున ప్రవేశరుసుముతో విడివిడిగా శ్రీ డి. శంకర్ సహాయ్, బి. ఎ. కన్వీనర్ అఖిలభారత యాదవ మహాసభ, 108, మహాత్మాగాంధీ రోడ్, సికింద్రాబాద్‌కు అందజేసి రసీదు తీసుకొనవచ్చును. ఉత్తమ ప్రదర్శనానికి రోలింగుకప్పు, ఏకాంకిక (సాంఘికం)పౌరాణిక చారిత్రక నాటకభాగాలకు విడివిడిగా ప్రథమ ద్వితీయబహుమతులు, మొత్తము ప్రదర్శనాలలో ఉత్తమ నటికి, ఉత్తమ హాస్యనటునికి బహుమతులివ్వబడతాయి.

బస్సు టైముటేబిల్

హైద్రాబాదు, సికింద్రాబాదు నగరాలు, సబర్బన్ బస్సు సర్వీసుల "టైమ్‌టేబిల్ ఛార్జీలపట్టీ" గల ప్రతులను గౌలీగూడాలోని సిటీబస్సుడిపో వద్ద నుంచిగాని లేదా రాణిగంజ్ ఎంక్వయిరీ కార్యాలయంనుంచి గాని అన్నిరోజులలోనూ ఉదయం 9 గంటలనుంచి సాయంత్రం 6గంటలవరకు ఎప్పుడయినా పొందవచ్చు. పై పుస్తకములో పేర్కొన్న బస్సు వేళ్లలు. ఛార్జీలు అక్టోబరు 1వ తేదీనుంచి అమలులో నున్నాయి. బస్సురూట్లు, దర్శనీయమయిన స్థలాలను తెలుపు ఒక రోడ్డుపటంకూడా ఈ పుస్తకములో చేర్చబడింది.

శ్రీమతి ఇందిరా గాంధి మెక్సికో ప్రయాణం

న్యూఢిల్లీ, అక్టో 21

శ్రీమతిఇందిరాగాంధి తన మెక్సికో పర్యటనకయి యీ వేళ ఢిల్లీనుండి విమానంలో బొంబాయికి బయలుదేరి వెళ్ళారు. ప్రధాని నెహ్రూ, అమెరికా రాయబారి బంకర్, మెక్సికో ప్రతినిధి డా॥ సెల్వడార్ ఫ్రేడ్రో బోలాండ్, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ ఫేబర్ పలువురు మిత్రులు ఆ మెకు వీడ్కోలిచ్చారు. ఆమె అమెరికాలోను, ఫ్రాన్స్‌లోను కూడా పర్యటించగలదు.

నాగార్జునసాగర్ వద్ద కృష్ణలో మొసళ్ళు

ఒకహైదాబాద్ ఉపాధ్యాయుని మృతి

హైద్రాబాద్, అక్టోబర్ 21

నాగార్జునసాగర్ వద్ద కృష్ణలో యీతకొడుతున్న శ్రీ జి నరసింహా అనే ఉపాధ్యాయుని 17 వ తేదీన ఒక మొసలి పట్టుకున్నది. ఈఉపాధ్యాయుడు మరి కొందరు విద్యార్థులతో నాగార్జున సాగర్‌కు విహార యాత్రి వెళ్ళారు. వీరు హైద్రాబాద్‌లోని విజయనగర్ ప్రాంత హైస్కూలుజట్టులోనివారు.

మొసలి వాత పడిన శ్రీ నరసింహా కళేబరం ఎక్కడా కానరాలేదు.

పాఠశాల పేరెంట్స్ కమిటీ సమావేశమై ఒక సంతాప తీర్మానం కావించింది.

33 వ సంయుక్త వారం
గురుదత్ సమర్పించు
చౌధ్వీకా చాంద్
ప్రభాత్ హైద్రాబాద్.
ఆటలు: 3-15, 6-30, 9-30. గం॥
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
- జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ లిమిటెడ్
(Trupix)

13 వ సంయుక్త వారము
జోహార్ ఫిలిమ్స్
బేవఖూఫ్
డా॥ కిషోర్‌కుమార్, మాలాసిన్హా, ప్రాణ్, ఇ. ఎస్. జోహార్.
లిబర్టీ
హైద్రాబాద్
ఆటలు:
3-15, 6-30 మరియు 9-30.
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల
(Trupix)

పత్రికా వార్తలు

శ్రీశ్రీశ్రీ గాయత్రీ పీఠాధిపతులకు వీడ్కోలు

నల్లకుంట (హైద్రాబాదు)యందలి శ్రీ శంకర మఠములో 16-10-60 ఆదివారము శ్రీ గాయత్రీ పీఠాధిపతులగు శ్రీశ్రీశ్రీ విద్యాశంకర భారతీ పూజ్యపాదుల వీడ్కోలుకార్యక్రమము జరుపబడినది. జగద్గురు శ్రీశ్రీ శృంగేరి స్వామివారి ఆనతిచే శ్రీ విద్యాశంకర భారతీస్వామి శ్రీ శంకర మఠమునందు చాతుర్మాస్య సంకల్పార్థమై శంకర భాష్య ప్రవచనార్థమై ప్రవేశించియుండిరి. చాతుర్మాస్య వ్రతము ముగిసినపిదప మరియొక మాసపర్యంతముండి భక్తుల ప్రార్థన ననుసరించి శ్రీశంకర మఠమునందు శ్రీ స్వామివారు శ్రీ శారదా నవరాత్రి కార్యక్రమమును, ఇతర కార్యక్రమములను జయప్రదముగా నెరవేర్చిరి.

కావలెను

ఈ క్రింది జిల్లాల వార్తలు పంపుటకు జిల్లా కేంద్రము నుండి విలేఖరి కావలెను.

(1) కరీంనగరం
(2) ఆదిలాబాదు
(3) నిజామాబాదు
(4) మెదకు

నియమముల కొరకు వెంటనే వ్రాయండి.

మేనేజరు
గోలకొండ పత్రిక
హైద్రాబాద్.

అద్భుత ప్రశంసలు మహోన్నత గౌరవస్థాయిని అందుకున్న యీయేటి మేటి చలనచిత్రం

సుభాష్ పిక్చర్స్

ఛలియా

నిర్మాత: సుభాష్ దేశాయ్
దర్శకత్వం: మన్‌మోహన్ దేశాయ్.

★ ★ ★

తారాగణం:
* రాజ్‌కపూర్,
* నూతన్,
* ప్రాణ్,
* రెహమాన్,
* శోభనాసమర్థ్.

అసాధారణ పాత్రచిత్రణకల అసాధారణ చిత్రం.

★ ★ ★

పై తరగతులకు అడ్వాన్స్ బుకింగ్.

జనతా చిత్ర విడుదల.

ఒకేసారి గొప్ప విడుదల.

దిల్‌షాద్
(సుల్తాన్‌బజార్) ఫోన్: 4750.
ఆదివారం వరకూ రోజూనాల్గాటలు:
మధ్యాహ్నం 12-0, సాయంత్రం 3-15, 6-30, రాత్రి 9-30.
సోమవారం నుండి
రోజూ మూడాటలు:
సాయింత్రం 3-15, 6-30, రాత్రి 9-30.

ప్రకాశ్
(మంగల్‌హాట్) ఫోన్: 2234
రోజూ నాల్గాటలు:
మధ్యాహ్నం 12-0, సాయింత్రం 3-15, 6-30, రాత్రి 9-30.

మినర్వా
సికింద్రాబాద్ ఫోన్: 6252
రోజూ మూడాటలు:
3-15, 6-30 రాత్రి 9-30.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd At the Golkonda Printing Press Hyderabad (A. P)